ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా, నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 127 శుక్రవారం 24 - 04 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 127 Friday 24 - 04 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## సీఎం రేవంత్ అధ్యక్షతన
# కేబినెట్ భేటీ

- సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ భేటీ
- ఆర్టీసీ సమ్మెపై కార్మిక సంఘాలతో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయం
- కాళేశ్వరంపై సీబీఐ విచారణకు ఒత్తిడి చేయాలని కేబినెట్ నిర్ణయం
- నేడు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలోని మంత్రుల బృందం కార్మిక సంఘాలతో చర్చలు



**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 23 :**
సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్టీసీ సమ్మెపై రేపు కార్మికులతో మాట్లాడాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులను ఆదేశించారు. నేడు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలోని మంత్రుల బృందం కార్మిక సంఘాలతో చర్చలు జరపనుంది. కేబినెట్ సమావేశంలో - మిగతా 2 లో



2 లో

## నర్సంపేటలో నిప్పంటించుకున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్

- రెండో రోజుకు చేరుకున్న ఆర్టీసీ సమ్మె
- నర్సంపేట డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న శంకర్ గౌడ్
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం లేదంటూ నిప్పంటించుకున్న డ్రైవర్

## తెలంగాణలోని అన్ని పాఠశాలలకు
# నేటి నుంచి వేసవి సెలవులు



- నేటి నుంచి 50 రోజుల పాటు వేసవి సెలవులు
- సెలవులు ప్రకటిస్తూ తెలంగాణ విద్యాశాఖ ఉత్తర్వులు
- ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు
- జూన్ 12న తిరిగి ప్రారంభంకానున్న పాఠశాలలు

**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 23 :**
విద్యార్థులందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే వేసవి సెలవుల సందడి తెలంగాణలో మొదలైంది. రేపటి నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ విద్యాశాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, ఏప్రిల్ 23 విద్యా సంవత్సరం అధికారికంగా ముగిసింది. నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలన్నీ వేసవి సెలవుల కారణంగా మూతపడనున్నాయి. - మిగతా 2 లో

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వుండదు

- కేంద్రం కీలక ప్రకటన
- ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరల పెంపు లేదన్న కేంద్రం
- ధరల పెంపు వార్తలు అవాస్తవం, దురుద్దేశపూర్వకమని వెల్లడి
- గడిచిన నాలుగేళ్లుగా ధరలు పెంచని ఏకైక దేశం భారతేనని స్పష్టీకరణ




2 లో



2 లో

## హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తత

- హర్మూజ్ జలసంధి నుంచి 14 భారత నౌకలు సురక్షితంగా బయటపడ్డాయన్న కేంద్రం
- పర్షియన్ గల్ఫ్‌లో మరో 14 నౌకలు ఉన్నట్లు తెలిపిన విదేశాంగ శాఖ
- ముంద్రా పోర్టుకు వస్తున్న నౌకపై బుధవారం దాడి చేసిన ఇరాన్
- నౌకలపై దాడుల ఘటనపై ఇరాన్‌కు భారత్ తీవ్ర నిరసన
- గత శనివారం రెండు భారత నౌకలపై కాల్పులు జరిపిన ఇరాన్

## తమిళనాడు, బెంగాల్‌లో
# ముగిసిన పోలింగ్



- రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదు
- సాయంత్రం 5 గంటలకే తమిళనాడులో 82.24%, బెంగాల్‌లో 89.93% ఓటింగ్
- కన్యాకుమారిలో పడవల్లో డ్యామ్ దాటి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న గిరిజనులు
- 2021 ఎన్నికల నాటి పోలింగ్ శాతాన్ని అధిగమించిన రెండు రాష్ట్రాలు
- డీఎంకే కూటమి 200కు పైగా సీట్లు గెలుస్తుందని ఎండీఎంకే నేత వైగో ధీమా

**వార్త సంధ్య, చెన్నై, ఏప్రిల్ 23 :**
తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 6 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఇవాళ తమిళనాడులో మొత్తం 234 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ జరగ్గా, పశ్చిమ బెంగాల్ లో 152 స్థానాల్లో తొలి విడత పోలింగ్ - మిగతా 2 లో

## అక్రమ చొరబాటుదారుల ఆట కట్టిస్తాం

- బెంగాల్‌ను విముక్తం చేయండి
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- హుగ్లీ జిల్లా బాలాగర్ లో అమిత్ షా బహిరంగసభ
- బెంగాల్ లో బీజేపీ ప్రభుత్వం రాగానే అక్రమ చొరబాటుదారుల ఆట కట్టిస్తామన్న అమిత్‌షా
- మే 5వ తేదీతో మమతా బెనర్జీ పాలన ముగుస్తుందని ధీమా



2 లో




2 లో

## అమరావతి రాజధానిగా కొత్త మ్యాప్ విడుదల

- కొత్త మ్యాప్ విడుదల చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించిన కేంద్ర ప్రభుత్వం
- కొత్త మ్యాప్ లో ఏపీ రాజధానిగా అమరావతి



## కొత్త పింఛన్లపై ఏపీ ప్రభుత్వం
# కీలక నిర్ణయం

- ఏపీలో కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం కసరత్తు
- తొలి విడతగా వితంతువులకు జూన్ 12 నుంచి పింఛన్లు
- రాష్ట్రవ్యాప్తంగా 1.53 లక్షల మందికి కొత్తగా ప్రయోజనం
- ఆ తర్వాత దివ్యాంగులకు కొత్త పింఛన్లు ఇచ్చే యోచన
- కొత్త పింఛన్ల కోసం 10 లక్షల దరఖాస్తులు వస్తాయని అంచనా

**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 23 :**
ఏపీలో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మందికి కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్త పింఛన్ల మంజూరుకు కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా - మిగతా 2 లో

# అనకాపల్లిని అదృష్టం వరించింది

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దుతాం
- రాంబిల్లిలో రూ.5,400 కోట్లతో రెన్యూ సోలార్ ప్లాంట్‌కు శంకుస్థాపన
- రాంబిల్లిలో సోలార్ ఇన్‌ఘాట్ వేఫర్ ఉత్పత్తితో విదేశాలపై ఆధారపడే పరిస్థితి పోతుందన్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యమని వెల్లడి
- గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ వ్యవస్థ ధ్వంసమైందని విమర్శ
- విద్యుత్ ఛార్జీలు పెంచబోమన్న హామీకి కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ



**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 23 :**
భారీ పెట్టుబడులతో అనకాపల్లి జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, భవిష్యత్తులో ఈ జిల్లా పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే అగ్రస్థానానికి చేరుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గతంలో వెనుకబడిన రంగారెడ్డి జిల్లా ఎలాగైతే సంపన్న ప్రాంతంగా మారిందో, విశాఖకు సమీపంలో ఉన్న అనకాపల్లిని కూడా మరో రంగారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. గురువారం అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.5,400 కోట్ల పెట్టుబడితో రెన్యూ సోలార్ సంస్థ ఏర్పాటు చేస్తున్న 6.5 గిగావాట్ల ఇన్‌గాట్-వేఫర్ తయారీ - మిగతా 2 లో

# సంపాదకీయం

## యుద్ధాల్లో ఓడిపోతున్న గ్రంథాలయాలు!

యుద్ధాలకు, గ్రంథాలయాలకు మధ్య చరిత్రలో ఒక విషాదకరమైన సంబంధం ఉంది. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే అక్కడి సాంస్కృతిక వారసత్వ సంపదతోపాటు జ్ఞాన సంపదపైనా గురి పెడతారు. అందులో భాగంగా జ్ఞాన నిలయాలైన గ్రంథాలయాలు దాడికి గురవుతాయి. ఒక సమాజపు సామూహిక జ్ఞాపకాలను, గుర్తింపును, జ్ఞానాన్ని తుడిచిపెట్టేందుకు గ్రంథాలయాలపై దాడి చేయటమన్నది చరిత్రలో ఎన్నోసార్లు జరిగింది.గ్రంథాలయాలు ఒక జాతికి సంబంధించిన ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, చరిత్ర, సాహిత్యం, మేధో సంపత్తి మొదలైనవాటిని పుస్తక రూపంలో భద్రపరుస్తాయి, తరాల మధ్య వారధిగా పనిచేస్తాయి. కాబట్టి వాటిని నాశనం చేయడం ద్వారా ప్రస్తుత పాలనను, భవిష్యత్తు పునర్నిర్మాణాన్ని కూడా బలహీనపరచవచ్చు. కొన్ని సందర్భాల్లో ఈ దాడులు వ్యూహాత్మకంగా జరుగుతాయి. ఉదాహరణకు, సైనిక కమాండ్ లేదా పరిశోధనా కేంద్రాలుగా ఉపయోగపడే విశ్వవిద్యాలయ గ్రంథాలయాలపై దాడులు చేస్తారు. మరికొన్ని సందర్భాల్లో సాంస్కృతిక వారసత్వాన్ని, సామూహిక గుర్తింపును విచ్ఛిన్నం చేయడానికి దాడులు చేస్తారు.ప్రాచీన అలెగ్జాండ్రియా గ్రంథాలయం నుండి ఆధునిక కాలం వరకు గ్రంథాలయాల విధ్వంసం అనేది ఒక ఉద్దేశపూర్వక చర్య అని చరిత్ర పదేపదే నిరూపించింది. రష్యాఉక్రెయిన్ యుద్ధంలో దాదాపు 800లకు పైచిలుకు గ్రంథాలయాలు మట్టిలో కలిసిపోయాయి. కొన్ని వందల వేల సంవత్సరాల నుండి ఈ గ్రంథాలయాల్లో దాచిన దాదాపు 200 మిలియన్ల పుస్తక సంపద ఈ దాడుల్లో ధ్వంసమైంది. అలాగే, అమెరికా, ఇజ్రాయెల్ఇరాన్‌ల మధ్య ఫిబ్రవరి 28, 2026న దాడులు ప్రారంభమైనప్పటి నుండి కొన్ని వందల సంఖ్యల్లో గ్రంథాలయాలు కుప్పకూలాయి. ఆ గ్రంథాలయాల్లో కాపాడుతూ వచ్చిన వేల సంవత్సరాల పుస్తక జ్ఞాన సంపద అంతా నాశనమైంది. గ్రంథాలయాల నష్టంపై సమగ్ర నివేదికలు ఇంకా వెలువడుతున్నప్పటికీ, ఇప్పటివరకు ఉన్న నివేదికల ప్రకారం విస్తృతమైన సాంస్కృతిక వారసత్వం కలిగిన విశ్వవిద్యాలయ ప్రాంగణాలు ఎక్కువగా నష్టపోయాయి.మన దేశ చరిత్రలో జరిగిన యుద్ధాలలోనూ వెలకట్టలేని విజ్ఞా సంపదకు నిలయాలైన గ్రంథాలయాలు ఎన్నో ధ్వంసమయ్యాయి. ఉదాహరణకు 1193 సీఈలో బఖ్తియార్ ఖిల్జీ నలందా విశ్వవిద్యాలయంపై దాడి చేసినప్పుడు దాదాపు 90లక్షల తాళపత్ర గ్రంథాలు ఉన్న ఈ గ్రంథాలయం నెలల తరబడి కాలిందని చరిత్ర చెబుతున్నది. మధ్యయుగ దండయాత్రల సమయంలో భారతదేశం అంతటా అనేక గ్రంథాలయాలు, తాళపత్రాలు ధ్వంసమయ్యాయి. ఈ దాడుల వల్ల హిందూ, బౌద్ధ, ప్రాచీన భారతీయ జ్ఞాన వ్యవస్థల అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగింది.గ్రంథాలయం అంతరించడం అంటే కేవలం ఒక భవనం కూలిపోవడం కాదు; అది ఒక నాగరికత తాలూకు సామూహిక జ్ఞాపకశక్తి సగంలో తెగిపోవడం. ఇప్పుడున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటలీకరణ ద్వారా ఎప్పటికప్పుడు మనకున్న జ్ఞాన సంపదను డిజిటల్ డేటాగా మార్చి సురక్షితంగా నిక్షిప్తం చేయడం ద్వారా విలువైన జ్ఞాన సంపదను యుద్ధకాలపు విపత్కర పరిస్థితుల నుండి కాపాడవచ్చు. రేపు పుస్తక దినోత్సవం సందర్భంగా ఈ అంశంపై జరగాల్సిన చర్చను ప్రభుత్వాలు మరోమారు గుర్తు చేసుకోవాలి.

## అమరావతి రాజధానిగా కొత్త మ్యాప్ విడుదల

**మొదటిపేజీ తరువాయి -** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి శాశ్వత హోదా కల్పిస్తూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా కొత్త మ్యాప్‌ను విడుదల చేశాయి. దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఒక రాష్ట్ర రాజధానిని ఖరారు చేస్తూ పార్లమెంట్‌లో చట్టం చేసిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు-2026కు పార్లమెంట్ ఆమోదం తెలపడంతో, అమరావతికి తిరుగులేని అధికారిక హోదా దక్కింది. 2024 జూన్ 2 నుండి ఇది అమల్లోకి వచ్చేలా చట్టం చేయడం గమనార్హం. దీంతో గత కొన్నేళ్లుగా సాగుతున్న 'మూడు రాజధానుల' గందరగోళానికి శాశ్వతంగా తెరపడింది.ఏపీ అడ్మినిస్ట్రేటివ్ మ్యాప్‌లో మరో కీలక మార్పు చోటుచేసుకుంది. కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. ఈ నూతన జిల్లాల సరిహద్దులతో కూడిన అధికారిక పటాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం కూడా తన రికార్డుల్లో, భారత అధికారిక మ్యాప్‌లో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని అప్‌డేట్ చేసింది. ఇది దేశవ్యాప్త పరిపాలన అవసరాలకు ప్రామాణికంగా నిలవనుంది.

## తెలంగాణలోని అన్ని పాఠశాలలకు నేటి నుంచి వేసవి సెలవులు

**మొదటిపేజీ తరువాయి -** **సమ్మర్ హాలిడేస్ షెడ్యూల్:**

ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు మొత్తం 50 రోజుల పాటు విద్యార్థులకు సెలవులు ఉండనున్నాయి.జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి.సాధారణంగా ఏప్రిల్ నెలాఖరు వరకు తరగతులు జరిగేవి, కానీ ఈ ఏడాది ఎండలు ఇప్పటికే 40 డిగ్రీలు దాటుతుండటంతో విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ముందస్తుగానే సెలవులు ప్రకటించింది.

## నర్సంపేటలో నిప్పంటించుకున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్



**మొదటిపేజీ తరువాయి -** ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించడం లేదంటూ ఒక కార్మికుడు ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేడు రెండవ రోజుకు చేరుకుంది. పలుచోట్ల ఉద్యోగులు నిరసన తెలుపుతున్నారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న కోలా శంకర్ గౌడ్ ఒంటిపై తన శరీరానికి నిప్పంటించుకున్నాడు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వంలో విలీనం చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తూ, బస్టాండ్ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని వరంగల్‌లోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

## సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ




**మొదటిపేజీ తరువాయి -** సమ్మెపై ప్రధానంగా చర్చ జరిగింది. నర్సంపేట, నల్గొండ ఘటనల నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు ఎలాంటి తొందర పాటు నిర్ణయాలు తీసుకోవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదని కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో దృష్టి పెట్టిందని సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా నేడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు ఆర్టీసీ కార్మిక సంఘాలను పిలిచి మాట్లాడాలని ఆదేశించారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**కాళేశ్వరం అంశంపై కేబినెట్ చర్చ :** అలాగే, కేబినెట్ సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపైనా కూడా చర్చ జరిగింది. ఈ కేసులో జదీ× విచారణకు ఒత్తిడి తేవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.

# అనకాపల్లిని అదృష్టం వరించింది

**మొదటిపేజీ తరువాయి -** ప్లాంట్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర అభివృద్ధిపై తన ప్రభుత్వ దార్శనికతను ఆవిష్కరించారు.

**పెట్టుబడులతో పునర్నిర్మాణం**

గత ఐదేళ్ల పాలనలో విధ్వంసానికి గురైన ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మించాలన్న ఏకైక లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన జరిగిందని గుర్తుచేస్తూ, ఇప్పుడు రెన్యూ ఎనర్జీ సంస్థ భారీ పెట్టుబడితో ముందుకు రావడం శుభపరిణామమన్నారు. కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు జయంత్ సిన్హా వేగంగా అభివృద్ధి చెందుతున్న సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడం రాష్ట్రంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని కొనియాడారు. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇప్పటికే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా, రాంబిల్లిలో సోలార్ ఫలకాల తయారీ పరిశ్రమ రావడం ద్వారా రాష్ట్రం విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధ దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు.

**గ్రీన్ ఎనర్జీయే లక్ష్యం**



రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే ఈ రంగంలో రూ.5.95 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. 90 గిగావాట్ల మేర ప్రతిపాదనలు, ఒప్పందాలు (ఎంఓయూలు) సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఒక్క ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ సంస్థే రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తోందన్నారు. అభివృద్ధికి విద్యుత్ వినియోగం ఒక సూచిక అని, అందుకే విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని వివరించారు. దీనిలో భాగంగా పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నామని, ఆర్టీసీ కూడా 1,050 గ్రీన్ బస్సులను ప్రవేశపెడుతోందని, రాష్ట్రవ్యాప్తంగా 5,000 ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు.

**గత ప్రభుత్వంపై విమర్శలు**

గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైందని చంద్రబాబు ఆరోపించారు. 2019-24 మధ్య కాలంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను (పీపీఏలు) రద్దు చేయడం, నిర్వహణా లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయడం వంటి చర్యలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. పీపీఏల రద్దు కారణంగా విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపై వేల కోట్ల రూపాయల భారాన్ని మోపి 'ట్రూ అప్' ఛార్జీల రూపంలో వసూలు చేశారని విమర్శించారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, తమ ప్రభుత్వం ప్రారంభించిన విద్యుత్ సంస్కరణల ఫలాలను ప్రజలకు అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# కొత్త పింఛన్లపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి -** జూన్ 12వ తేదీ నుంచి తొలి విడతగా వితంతువులకు నెలకు రూ.4,000 చొప్పున పింఛన్లు అందించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ మేరకు అర్హుల గుర్తింపు, నిధుల సమీకరణపై అధికారులు దృష్టి సారించారు.అధికారిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో కొత్తగా 1.53 లక్షల మంది వితంతు పింఛన్‌కు అర్హులుగా ఉన్నారు. వీరందరికీ పింఛన్లు మంజూరు చేస్తే, ప్రభుత్వానికి నెలకు రూ.61 కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు లెక్కగట్టారు. కాగా, కూటమి ప్రభుత్వం ఇప్పటికే పింఛన్ తీసుకునే భర్త మరణిస్తే, వారి భార్యలకు 'స్పౌజ్' కేటగిరీ కింద వెంటనే పింఛన్ మంజూరు చేస్తోంది. ఈ విధానంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు సుమారు 2.30 లక్షల మందికి కొత్తగా పింఛన్లు అందాయి. అయితే, 60 ఏళ్లలోపు మగవారికి పింఛన్లు అందకపోవడంతో భర్త చనిపోయిన మహిళలకు వితంతు కోటాలో పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.వితంతు పింఛన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత, దివ్యాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దివ్యాంగుల కేటగిరీలో సుమారు లక్ష మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. అయితే, ప్రస్తుతం దివ్యాంగుల కోటాలో 6.50 లక్షల మంది పింఛన్ తీసుకుంటుండగా, వారిలో దాదాపు లక్ష మంది అనర్హులు ఉన్నారని ప్రభుత్వం గుర్తించింది. సదరం సర్టిఫికెట్లలోని లోపాలను సరిదిద్ది, అనర్హులను




ఏరివేసే ప్రక్రియపై అధికారులు దృష్టి సారించారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక, అర్హులైన దివ్యాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు.ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం వృద్ధులు, ఒంటరి మహిళలు, ఆరోగ్య పింఛన్లతో కలిపి మొత్తం 28 కేటగిరీలలో లబ్ధిదారులకు ప్రతినెలా పింఛన్లు పంపిణీ చేస్తోంది. కొత్త పింఛన్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కేటగిరీలలో కలిపి దాదాపు 10 లక్షల మంది దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వీరందరికీ పింఛన్లు మంజూరు చేస్తే, నెలకు రూ.400 కోట్లు, ఏడాదికి రూ.4,800 కోట్ల మేర అదనపు భారం పడనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దశలవారీగా అర్హులకు పింఛన్లు అందించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. దీనిపై త్వరలోనే పూర్తిస్థాయి స్పష్టత రానుంది.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వుండదు

**మొదటిపేజీ తరువాయి -** పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయంటూ వస్తున్న మీడియా కథనాలపై కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ స్పందించింది. ఈ వార్తలను 'దురుద్దేశపూర్వకమైనవి, తప్పుదోవ పట్టించేవి'గా అభివర్ణిస్తూ కొట్టిపారేసింది. ధరల పెంపునకు సంబంధించి ప్రభుత్వ పరిశీలనలో ఎలాంటి ప్రతిపాదన లేదని 'ఎక్స్' వేదికగా స్పష్టం చేసింది.ప్రజలలో అనవసర భయాందోళనలు సృష్టించేందుకే ఇలాంటి వార్తలను ప్రచారం చేస్తున్నారని మంత్రిత్వ శాఖ పేర్కొంది. "గత నాలుగేళ్లుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరగని ఏకైక దేశం భారత్. అంతర్జాతీయంగా ధరలు భారీగా పెరిగినప్పటికీ, ఆ ప్రభావం ప్రజలపై పడకుండా ప్రభుత్వం, ప్రభుత్వ




రంగ చమురు సంస్థలు నిరంతరం చర్యలు తీసుకున్నాయి" అని వివరించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరిగి, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పటికీ భారత్‌లో ధరలు స్థిరంగానే ఉన్నాయని గుర్తుచేసింది.

**దేశంలో సాధారణంగానే ఎల్పీజీ సిలిండర్ల సరఫరా**

ఇదే సమయంలో దేశంలో వంటగ్యాస్ (ఎల్పీజీ) సరఫరా సాధారణంగా ఉందని, ఎక్కడా కొరత లేదని పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. మరోవైపు అమెరికా-ఇరాన్ శాంతి చర్చలు నిలిచిపోవడంతో హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 103 డాలర్లు దాటగా, డబ్ల్యూటీఐ క్రూడ్ ఆయిల్ ధర 94 డాలర్లకు పైగా ట్రేడ్ అవుతోంది.

# తమిళనాడు, బెంగాల్ లో ముగిసిన పోలింగ్

**మొదటిపేజీ తరువాయి -** నిర్వహించారు. రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ప్రజలు, తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు భారీ ఉత్సాహం ప్రదర్శించారు. ఎన్నికల సంఘం అంచనాల ప్రకారం, సాయంత్రం 5 గంటలకే పశ్చిమ బెంగాల్‌లో 89.93 శాతం, తమిళనాడులో 82.24 శాతం పోలింగ్ నమోదైంది. ఇది 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 82 శాతం, 74 శాతం కంటే గణనీయంగా అధికం కావడం గమనార్హం. ఎన్నికలకు ముందు తీవ్ర వివాదానికి దారితీసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) డ్రైవ్ ప్రభావం ఏమాత్రం కనిపించకపోగా, పోలింగ్ శాతం ఊహించని స్థాయికి చేరడం విశేషం.తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ, నామ్ తమిళర్ కట్చి (ఎన్టీకే), తమిళగ వెట్రి కళగం (టీవీకే) మధ్య చతుర్ముఖ పోటీ నెలకొంది. చెన్నైలో పోలింగ్ చివరి గంటలో, ఓటర్లు తమ హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. ఏఐఏడీఎంకే అభ్యర్థి డి. జయకుమార్, బీజేపీ నేత ఖుష్బూ సుందర్ వంటి ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకుని, ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు.ఈ ఎన్నికల్లో కన్యాకుమారి జిల్లాలో ప్రజాస్వామ్య స్ఫూర్తి వెల్లివిరిసింది. రోడ్డు సౌకర్యం లేని మారుమూల కొండ ప్రాంతాలకు చెందిన 'కని' గిరిజన తెగ ప్రజలు, పెచిపారై డ్యామ్‌లో పడవలపై ప్రయాణించి వచ్చి మరీ ఓటు వేశారు. డ్యామ్‌లో నీటిమట్టం ఎక్కువగా



ఉండటంతో, జిల్లా యంత్రాంగం లైఫ్ జాకెట్లతో కూడిన మూడు ప్రత్యేక పడవలను ఏర్పాటు చేసి వారిని సురక్షితంగా పోలింగ్ కేంద్రాలకు తరలించింది. మరోవైపు, డీఎంకే కూటమి 200కు పైగా స్థానాల్లో గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని ఎండీఎంకే నేత వైగో ధీమా వ్యక్తం చేశారు.అదేవిధంగా, పశ్చిమ బెంగాల్‌లో తొలి విడతలో భాగంగా 16 జిల్లాల పరిధిలోని 152 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉత్తర బెంగాల్‌లోని కూచ్ బెహార్, డార్జిలింగ్, జల్‌పాయ్‌గురి, దక్షిణ బెంగాల్‌లోని ముర్షిదాబాద్, పురులియా, బంకురా వంటి జిల్లాల్లో ఓటర్లు భారీగా తరలివచ్చారు. మిగిలిన 142 నియోజకవర్గాలకు రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుంది. రెండు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు మే 4న చేపట్టి, ఫలితాలను వెల్లడిస్తారు. ఈ ఫలితాలు రెండు రాష్ట్రాల భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

# అక్రమ చొరబాటుదారుల ఆట కట్టిస్తాం



**మొదటిపేజీ తరువాయి -** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హుగ్లీ జిల్లా బాలాగర్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారీ బహిరంగసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర భద్రత, ఆర్థిక వ్యవస్థపై అక్రమ వలసల ప్రభావాన్ని ఎండగట్టారు.బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం రాగానే ఒక్కరిని కూడా అక్రమంగా సరిహద్దు దాటి రానివ్వబోమని, ఇప్పటికే ఉన్న వారిని గుర్తించి పంపించివేస్తామని స్పష్టం చేశారు. స్థానిక యువతకు దక్కాల్సిన రేషన్, ఉద్యోగాలను ఈ అక్రమ వలసదారులు లాగేసుకుంటున్నారని, ఇది రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఆటంకమని ఆరోపించారు.మీరు వేసే ఓటు కేవలం ఒక ఎమ్మెల్యే కోసమే కాదని, అక్రమ చొరబాటుదారుల నుంచి బెంగాల్ విముక్తి కోసం కూడా అని పేర్కొన్నారు. మే 5వ తేదీతో 'దీదీ' పాలన ముగుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.నేడు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి తొలి దశ (152 స్థానాలు) పోలింగ్ జరుగుతోంది. సాయంత్రం 5 గంటల సమయానికే దాదాపు 89 శాతానికి పైగా భారీ ఓటింగ్ నమోదైంది. ఇది మరింత పెరిగే అవకాశం ఉంది.

# హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తత



**మొదటిపేజీ తరువాయి -** హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, గత కొన్ని వారాల్లో 14 భారత నౌకలు ఆ ప్రాంతం నుంచి సురక్షితంగా బయటపడ్డాయని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. అయితే, మరో 14 నౌకలు ఇంకా పర్షియన్ గల్ఫ్‌లోనే ఉన్నాయని తెలిపింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ గురువారం న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఈ వివరాలు తెలిపారు.పశ్చిమాసియాలో ఘర్షణల నేపథ్యంలో, ప్రపంచ చమురు వాణిజ్యంలో ఐదో వంతు జరిగే హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. కాల్పుల విరమణ ప్రకటించిన కొన్ని గంటల్లోనే, భారత్‌లోని ముంద్రా పోర్టుకు వస్తున్న 'ఎపామినోడాస్' అనే నౌకపై ఇరాన్ దాడి చేసింది. లైబీరియా జెండాతో ఉన్న ఈ నౌకతో పాటు మరో షిప్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్టు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది.అంతకుముందు గత శనివారం కూడా, అనుమతి పొందిన రెండు భారత నౌకలపై ఇరాన్ దాడి చేసింది. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఢిల్లీలోని ఇరాన్ రాయబారి మొహమ్మద్ ఫతాలీని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పిలిపించి మాట్లాడారు. భారత నౌకలపై ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కాల్పులు జరపడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వాణిజ్య నౌకల భద్రతకు భారత్ ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.గతంలో భారత్‌కు వచ్చే నౌకలకు ఇరాన్ సురక్షిత మార్గాన్ని కల్పించిన విషయాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, నౌకల రాకపోకలను తిరిగి సులభతరం చేయాలని కోరినట్లు విదేశాంగ శాఖ పేర్కొంది.

## కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యంతోనే ఆర్టీసీ సమ్మె

## : ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 23 (వార్త సంధ్య):** ప్రభుత్వ మొండి వైఖరికీ నిరసనగా దిల్‌సుఖ్‌నగర్ సిటీ డిపో వద్ద ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సముచిత డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఆమోదించి సమ్మెను విరమింపజేయాలని కోరారు ప్రభుత్వ నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగానే ఉద్యోగులు సమ్మెకు దిగాల్సి వచ్చిందని ఆయన అన్నారు. ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, సమ్మె విరమించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

### నగరం పల్లి సర్పంచ్ నాతరి లత శ్రీనివాస్



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 23 (వార్త సంధ్య) :** మంథని మండలం లోని నగరంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నగరంపల్లి మరియు మహబూబ్ పల్లి గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో సర్పంచి నాతరి లత శ్రీనివాస్ బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోరెడ్డి ప్రసన్న తిరుపతి రెడ్డి, వార్డు మెంబర్లు నౌన్ల సదానందం,గడ్డం సరోజన,కన్నూరి స్నేహ, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ మరియు పిఎసిఎస్ సిఈఓ మామిడాల అశోక్, రైతులు, హమాలీలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యశోద ఆసుపత్రిలో అత్యాధునిక

## వైద్య సేవలు -యూరాలజిస్ట్ డాక్టర్ గోపీచంద్



**, కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 ( వార్తా సంధ్య):** కామారెడ్డి పట్టణంలోని యశోద హాస్పిటల్ లో యూరాలజిస్ట్ వైద్యులు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపీచంద్ మాట్లాడుతూ మన జనాభాలో సరాసరి 5 శాతం మందికి కిడ్నీలో రాళ్లు ఉన్నాయని, మొదటి దశలోనే గుర్తించి వైద్యం అందిస్తే ఆపరేషన్ వరకు వెళ్లే అవసరం లేదని అన్నారు. యశోద ఆసుపత్రిలో అత్యంత నాణ్యమైన వైద్య పరికరాలు రోబోటిక్ ఎక్రేలు అందుబాటులో ఉన్నాయని, మిగతా దేశాలతో పోల్చి చూస్తే మన దేశంలో అత్యంత తక్కువ ఖర్చుతో వైద్యం అందుతుందని పేర్కొన్నారు. కిడ్నీ క్యాన్సర్ కు సంబంధించిన రోబోటిక్ వైద్య పరీక్షలు యశోద హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ యశోద సిబ్బంది పాల్గొన్నారు.

## వార్త సంధ్య కథనంతో కదిలిన అధికారులు

## ప్రకృతి వనం అభివృద్ధికి చర్యలు ప్రారంభం

### 60వ డివిజన్ కార్పొరేటర్ భీమా శ్రీవల్లి ఆగ్రహం

### వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్

### హర్షం వ్యక్తం చేసిన డివిజన్ ప్రజలు








**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 23 (వార్తా సంధ్య) :** ప్రకృతి వనం దుర్వస్థితి పై ఏప్రిల్ 14 వ తారీఖు నాడు 'వార్త సంధ్య' లో ప్రచురితమైన కథనం ప్రభావంతో మున్సిపల్ అధికారులు కదిలారు. 60వ డివిజన్ కార్పొరేటర్ భీమా శ్రీవల్లి కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పరిస్థితి పై వెంటనే చర్యలు ప్రారంభమయ్యాయి. మున్సిపల్ కమిషనర్ స్పందించి ప్రజల సౌకర్యార్థం ప్రకృతి వనం పరిసరాల్లో వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. అలాగే మున్సిపల్ కార్మికులతో వనం మొత్తం పరిశుభ్రత పనులు చేపట్టి చెత్తను పూర్తిగా తొలగించారు. వనం పరిశుభ్రంగా మారడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. వనం అభివృద్ధి కోసం మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ భీమా శ్రీవల్లి మాట్లాడుతూ, ప్రజల కోసం ఏర్పాటు చేసిన ప్రదేశాల పరిరక్షణలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన 'వార్త సంధ్య'కు ఆమె అభినందనలు తెలిపారు.

## ధన్వాడలో వైభవంగా దత్తాత్రేయ స్వామి వార్షికోత్సవం

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దుద్దిళ్ల శ్రీను బాబు



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 23 (వార్త సంధ్య) :** మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గురువారం శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయ 5వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు, హోమాలు, యాగాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ దత్తాత్రేయ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి కుటుంబం ఆనందంగా,అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, యాగాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింతగా అలంకరించాయి. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి అహంకారానికి హైకోర్టు తీర్పు పరాకాష్ట

### ఒర్రుడు..అబద్దాలు మాని పరిపాలనపై దృష్టి పెట్టాలే

### కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్దరణ బాధ్యత మంత్రి తీసుకోవాలే

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 23 (వార్త సంధ్య) :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహంకారానికి హైకోర్టు తీర్పు పరాకాష్టగా నిలుస్తుందని, ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు కళ్లు తెరువాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని రాజగృహలో హైకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైకోర్టు తీర్పు తర్వాత పీసీ ఘోష్ కమీషన్ రిపోర్ట్ పీసీసీ స్ట్రిఫ్‌గా నిర్ధారించబడిందని అన్నారు. రేవంత్‌రెడ్డి గొంతుపెద్దగా ఉందని ఒర్రుడు బంద్ చేసి అబద్దాలు ఆడుదు మానేసి పరిపాలనపై దృష్టి పెట్లాలని ఆయన డిమాండ్ చేశారు. గత మూడేళ్లుగా అద్దూఅదుపు లేకుండా ఒర్రిన సీఎం రేవంత్‌రెడ్డి హైకోర్టు తీర్పుతోనైనా కళ్లు తెరువాలని ఆయన అడుగులకు మడుగులు ఒత్తే మంథని ఎమ్మెల్యే కళ్లు తెరుస్తాడని బావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఏదైనా ప్రాంతానికి ప్రాజెక్టు వస్తే ఆహ్వానించాల్సిన ఆ ప్రాంత ప్రతినిధి కాళేశ్వర ప్రాజెక్టును వ్యతిరేకించడం దుర్మార్గం దౌర్భాగ్యమన్నారు. దాంట్లో ముందు వరుసలో దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిలబడటం ఆశ్చర్యకరమన్నారు.150 కిలోమీటర్ల విస్తీర్ణంలో నియోజకవర్గంలోనే నీళ్లు నిలబడి ఉంటున్న ఇంత పెద్ద ప్రాజెక్టుతో పశ్చమ తూర్పు గోదావరిని తలపించే విధంగా ఈ ప్రాంతం మారుతున్న క్రమంలో అధికారంలోకి వచ్చి కళ్లలో కారం పోసుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు తమ్మడిశెట్టి వద్ద ప్రాజెక్టు కడితే బాగుంటదని మాట్లాడిన నాయకులు మూడేళ్లయినా ప్రతిపాదన చేయలేదని తట్టెడు మట్టి తీయలేదన్నారు. తమ్మిడిశెట్టి నుంచి మేడిగడ్డకు కేసీఆర్ ఒకరి ఆలోచన కాదని, క్యాబినెట్ నిర్ణయంతో పాటు ఇంజనీరింగ్ నిపుణుల కమిటి లోతైన అధ్యయనం చేసి రిపోర్ట్ ఇచ్చిన తర్వాతనే కేసీఆర్ ప్రభుత్వం మేడిగడ్డ వద్ద బ్యారేజీ మొదలు పెట్టిందని హైకోర్టు తేల్చి చెప్పిందని,ఈ విషయంలో ఇకనైనా అజ్ఞానులకు జ్ఞానం రావాలని ఆయన కోరుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న దుష్ప్రచారంపై హైకోర్టు కుడా మందలించిందని, కేసీఆర్ అనుమతి లేకుండా ఆయనను అబాసుపాలు చేసేలా దుష్ప్రచారం చేయడం చట్ట విరుద్దమని ,కేసీఆర్, హరీష్‌రావుతో పాటు ఆనాడు పని చేసిన అధికారులను బదనాం చేయడం కూడా చట్ట విరుద్దమని హైకోర్టు చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు.హైకోర్టు తేల్చి చెప్పినా సీఎం రేవంత్‌రెడ్డి కళ్లు తెరువడని,అందుకే రేవంత్‌రెడ్డి బ్యాచ్‌ను దండుపాళం బ్యాచ్ అని కేటీఆర్ అన్నదన్నారు. కాళేశ్వరం పూర్తిగా కొట్టుకు పోయిందని బదనాం చేసినోళ్లు ఈనాడు మేడిగడ్డకు కాన్వాయ్ తో బ్యారేజీమీద నుంచి పోయి పగుళ్లను చూసి వచ్చి మళ్లీ సభలో మేడిగడ్డ కూలిపోయిందని అనడం హస్యాస్పదన్నారు. రేవంత రెడ్డి కళ్లున్న కబోదిలా మాట్లాడుతున్నాడని అన్నారు. మూడు సార్లు బారీ వర్షాలు,లక్ష క్యూసెక్కుల వరద నీటి తట్టుకుని నిలబడ్డదని, కుంగి పోయింది కానీ ఇంత పెద్ద వరదలు వచ్చినా ఇంచు కదలలేదని ఆయన తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బదనాం చేసిన కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నుంచి కేసీఆర్ వరకు దుష్పచారం చేసి అధికారంలోకి వచ్చిండ్లని ఆయన అన్నారు. అయితే ఈసారి వర్షాలు తక్కువగా ఉంటయని నీళ్లకు ఇబ్బంది ఏర్పడు తుందని వాతావరణశాఖ హెచ్చరించినా కాళేశ్వరం ప్రాజెక్టు లో నీళ్లు ఆపడం లేదని,ఇప్పటికైనా కాళేశ్వరం ప్రాజెక్టును పునరుద్దరించి రైతులకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత పెద్ద సమాజం ఓట్లు వేసి గెలిపిస్తే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ ప్రాంత ప్రజలు, రైతుల గురించి కనీసం ఆలోచన చేయడం లేదని, వ్యవసాయం, రైతులు అంటే ఆయనకు తెలియదని ఎద్దేవా చేశారు. అనేక ఏండ్లుగా మానేరు, గోదావరినది ద్వారా నీళ్లు వృదాగా పోతున్నా ఈ ప్రాంత ఎమ్మెల్యేగా పరివాహక ప్రాంతాలకు నీళ్లు అందించాలని ఏనాడు ఆలోచన చేయలేదని విమర్శించారు.హైకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి, ఆయన క్యాబినెట్ కళ్లు తెరువాలని, కాళేశ్వరం ప్రాజెక్టు అందరికి శ్రీరామ రక్ష అని గ్రహించి ప్రాజెక్టు పునరుద్దరణకు మంథని ఎమ్మెల్యే పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూడాలి

### ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్...



**ఖమ్మం జిల్లా బ్యూరో, ఏప్రిల్ 23 (వార్త సంధ్య) :** టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ సమ్మె 2వ రోజు నేపథ్యంలో నగరంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోవద్దని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్పష్టం చేశారు. గురువారం బైపాస్ రోడ్డులో గల ఆర్టీసీ నూతన బస్టాండ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. స్థానిక పరిస్థితులపై ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. బందోబస్త్ లో వున్న పోలీస్, అధికారులు సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్టీసీ జేఏసీ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రైవేట్ డ్రైవర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పూర్తిస్థాయిలో పోలీస్ రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. అదేవిదంగా ప్రజా రవాణా వ్యవస్థకు (బస్సులు) ప్రభుత్వ అస్తులకు నష్టం కలిగించడం, ఆటంకాలు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి కి ఆదేశించారు.

## పది గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 23 (వార్త సంధ్య) :** మంథని మండలంలోని పది గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు ప్రారంభించారు. మండలంలోని పుట్టపాక, అక్కేపల్లి, నగరంపల్లి, మహబూబ్ పల్లి, మల్లేపల్లి, పోతారం, నాగారం, కన్నాల, గుంజపడుగు, సిరిపురం వరి ధాన్యం కేంద్రాలను సర్పంచులు కన్నూరి రాజబాపు,పెయ్యల సంధ్య - సురేష్, నాతరి లత - శ్రీనివాస్, లక్కాకుల సత్యనారాయణ, ఎడ్ల ఆదిత్య, బెల్లంకొండ శ్రీదేవి - సత్యనారాయణ రెడ్డి, గుడిసె గట్టయ్య, దండవేన సంధ్య -భానేష్, గోదారి లక్ష్మీ లు ప్రారంభించారు. రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, ఊదరి శంకర్,కుంట రాజు,రాం రాజశేఖర్,బూడిద శంకర్, ఎడ్ల శ్రావణ్, కన్నూరి సుదర్శన్,చాట్లపల్లి మధు, సంతోష్,ఆకుల సురేష్, అయిలి సతీష్, పోరెడ్డి జ్ఞానప్రసన్న-తిరుపతి రెడ్డి, నౌండ్ల సదానందం, కన్నూరి రజిత-సంతోష్,గువ్వల ప్రశాంత్, కొవ్వూరి శైలజ, గోష్కి శంకర్,ఎరుకల మోహన్ సాయి,ఎడ్ల సత్యనారాయణ,దాసరి గట్టయ్య,దాసరి లక్ష్మీ, ఎరుకల లలిత -వెంకటస్వామి,భాస్కర్ రెడ్డి,పోయిల రాజయ్య, గాదె దివ్య, కావటి రజిత, గాదె సంజీవ రెడ్డి, పాపిరెడ్డి,సంతోష్ రెడ్డి, గుర్రాల రాజలింగు,బొల్లి శంకర్,సమ్మయ్య,మిటుకు రామ్మూర్తి,గోదారి మహేందర్, రైతులు, ప్రజాప్రతినిధులు,హమాలీ సంఘం నాయకులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం జీవితం మార్చే శక్తి

### డిజిటల్ యుగంలోనూ పుస్తకాల ప్రాముఖ్యత అమూల్యం

### పుస్తకాలతోనే వ్యక్తిత్వ వికాసం సాధ్యం

### గ్రామీణ ప్రాంతాల్లో పఠనానికి ప్రాధాన్యం పెంచుతాం

### పుస్తకాలు మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దుతాయి

### భద్రాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 23 (వార్తా సంధ్య):** పుస్తకాలు మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దుతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. పుస్తక దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుస్తకాలు మనిషి జీవితాన్ని మార్చగల శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. పఠనం ద్వారా జ్ఞానం పెరుగుతుందని, సమాజంలో అవగాహన, చైతన్యం కలుగుతాయని తెలిపారు. ముఖ్యంగా యువత రోజుకు కనీసం ఒక గంట అయినా పుస్తక ప...

## రెండవ రోజు విజయవంతంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 23 (వార్త సంధ్య) :** మంథని ఆర్టీసీ డిపో జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె ఉధృతంగా,2వ రోజు గురువారం విజయవంతం అయింది.కార్మికులందరు డిపో వద్దకు చేరుకొని,"హమారే మంగే నై దియే తో బస్సు క పయ్య నై చాలేగా" అని నినాదాలు చేస్తూ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వ మొండివైఖరిని ఎండగట్టారు. 2వ రోజు సమ్మెకి మద్దతుగా బీఆర్ఎస్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మరియు భూపాలపల్లి మాజీ జడ్పీటీసీ జక్కు శ్రీహర్షిని బీఆర్ఎస్ నాయకులు శంకర్ గౌడ్, కౌన్సిలర్ రాజు గౌడ్ మరియు తగరం శంకర్ లాల్, మంథని లక్ష్మణ్,మిరియాల ప్రసాదరావు, తిరుపతి, అత్తే చంద్రమౌళి,శంకేశి రవీందర్ మరియు జేఏసీ చైర్మన్ కేకే రెడ్డి,వైస్ చైర్మన్ ఐలయ్య,వైస్ చైర్మన్ ఖాదర్,కన్వీనర్ గంధం రమేష్, సిఓ కన్వినర్లు ఖుతుబుద్దీన్ ,జనార్దన్, సదయ్య, పోచయ్య, జేడీ నాయక్,గోపాల్,మహిళా కార్యదర్శి ఇంతియాజ్ బేగం అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## డీఎంహెచ్ఓ కార్యాలయ

## సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### జీత బిల్లులు ప్రాసెస్ చేయడానికి నగదు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23( వార్త సంధ్య) :** పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డిఎంఏచ్ఓ ) కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండి.అజీమ్ ఖాన్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్ ఓ.రాము ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న కొత్తగా నియమితులైన ల్యాబ్ టెక్నీషియన్ల జీతాలు ఐఎఫ్ఎంఎస్ పోర్టల్ లో ప్రాసెస్ చేయడం కోసం సంబంధిత అధికారులచే నగదు డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ నిర్వహించగా, సూపరింటెండెంట్ ఎండి. అజీమ్ ఖాన్ మరియు సీనియర్ అసిస్టెంట్ ఓ. రాము జీత బిల్లులు సిద్ధం చేయడం, ప్రాసెస్ చేయడం విషయంలో అక్రమాలు, అధికార దుర్వినియోగం చేసినట్లు తేలినట్లు పేర్కొన్నారు. విచారణలో భాగంగా ల్యాబ్ టెక్నీషియన్ల నుంచి నగదు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో పాటు,సంబంధిత వివరాల్లో అవకతవకలు గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ వెల్లడించారు. అందుబాటులో ఉన్న సాక్ష్యాధారాల పరిశీలన మేరకు,సూపరింటెండెంట్ ఎండి.అజీమ్ ఖాన్ మరియు సీనియర్ అసిస్టెంట్ ఓ.రాము ను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. సస్పెన్షన్ కాలంలో సంబంధిత అధికారులు ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్‌ను వీడరాదని,నిబంధనల ప్రకారం సబ్సిస్టెన్స్ అలవెన్స్ చెల్లించబడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి: డీఈఓ



**యాదాద్రి భువనగిరి జిల్లా,ఏప్రిల్23(వార్త సంధ్య):** యాదాద్రి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామం లో గురువారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో జరిగిన ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల



సమావేశం (పి.టి.ఎం) ముఖ్య అతిథిగా హాజరయ్యారు యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కె. సత్యనారాయణ , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు,ప్రజా ప్రతినిధులకు ఉందని సూచించారు. పాఠశాల మీద నమ్మకంతో బడికి పంపిన తల్లిదండ్రులకు, మరియు సంఖ్య పెరుగటకు అందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యాధికారికి కృతజ్ఞతలు తెలిపారు,పాఠశాల లో విద్యార్థుల చదువు గురించి ప్రగతి సమావేశంలో అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సమస్యలపై తల్లిదండ్రులు , ప్రధానోపాధ్యాయురాలు ఆయనకు విన్నవించగా పరిష్కరిస్తాని హామి ఇవ్వడం జరిగింది. మద్యాహ్న భోజనము గురించి పిల్లలను అడిగి తెలుసుకొని, పిమ్మట ప్రగతి పత్రాలు (ప్రోగ్రెస్ కార్డులు) ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సుద్దాల పాఠశాలలో జరిగిన సమావేశానికి హాజరు అయ్యారు అక్కడ పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం అయ్యారు , ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు, ప్రదానోపాధ్యాయురాలు పి.రజనీ కుమారి, ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు. పునర్వసు,శ్వేతా రెడ్డి, సి. ఆర్. పి. బసవ. లింగం,ఉపాధ్యాయులు ఏ. వేణు, ఎం. సుధాకర్, తల్లి దండ్రులు, రమేష్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు,

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



# ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన ('సెల్ఫ్ ఎన్యుమరేషన) ప్రక్రియ..

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**నమోదు తర్వాత వచ్చే 11 అంకెల ఎస్ఈ ఐడి ని గణన సమయంలో ఎన్యుమరేటర్‌కు అందజేయాలి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్- 23( వార్త సంధ్య) :** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెన్సస్ 2027లో భాగంగా, పెద్దపల్లి జిల్లాలో స్వీయ గణన ( సెల్ఫ్- ఎనుమరేషన్ ) ప్రక్రియను ఏప్రిల్ 26, 2026 నుండి మే 10, 2026 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డిజిటల్ విధానం ద్వారా పౌరులు ఎటువంటి ఆటంకం లేకుండా, ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ ద్వారా తమ ఇంటి వివరాలను నమోదు చేసుకోవచ్చని,తద్వారా గణన ప్రక్రియ మరింత పారదర్శకంగా,ఖచ్చితంగా మరియు వేగంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నిర్దేశిత వెబ్‌సైట్ ([https://se.census.gov.in] (https://se.census.gov.in)) ద్వారా వివరాలను నమోదు చేసుకున్న తర్వాత, 11 అంకెల ప్రత్యేక సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి (ఎస్ఈ ఐడి ) జనరేట్ అవుతుందని,ఆ ఐడిని స్క్రీన్‌షాట్ తీసుకోవాలని లేదా నోట్ చేసుకోవాలని తెలిపారు. గణన కోసం ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు,సదరు ఎస్ఈ ఐడి ని వారికి చూపడం ద్వారా ధృవీకరణ ప్రక్రియ సులభతరం అవుతుందని ఆయన వివరించారు. జిల్లా ప్రజలందరూ ఈ డిజిటల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సెన్సస్ 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

## రిజిస్ట్రేషన్ లేకుండా ఆసుపత్రులు నిర్వహించకూడదు డిఎంహెచ్ఓ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 (వార్త సంధ్య ) :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు రామగుండం టౌన్ పరిధిలోని కంటి ఆసుపత్రులను ఈ మధ్య కాలంలో తనిఖీ నిర్వహించడం జరిగింది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ అన్నారు. వీటిలో ఈ సందర్భంగా రెండు ఆసుపత్రులకు అనుమతి పత్రాలు లేనట్టు గుర్తించడం జరిగింది. వీరికి నోటీసు లు జారీచేశాము అని అన్నారు.ఆప్టికల్ దుకాణాలు కంటి పరీక్షలు నిర్వహించరాదని అన్నారు. కేవలం డాక్టర్ ప్రిస్క్రైబ్ చేసిన అద్దాలను మాత్రమే ఇవ్వాలి అని అన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్-2010 ప్రకారం అన్ని ఆసుపత్రులు, కంటి క్లినిక్స్, దయాగ్నొస్టిక్ కేంద్రం లు, క్లినిక్ లు, స్కానింగ్ కేంద్రాలు, ఫిజియోథెరపీ కేంద్రాలు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని అన్నారు. రిజిస్ట్రేషన్ లేని వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని అని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**బిల్లుల జమ ప్రక్రియలో లోపాలు సరిదిద్దాలి**

**సాంకేతిక సమస్యల పరిష్కారానికి తక్షణమే ప్రత్యేక చొరవ చూపాలి**

**క్షేత్రస్థాయి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించండి**

**బిల్లుల చెల్లింపుల విషయంలో పేదలను ఇబ్బందులకు గురిచేయవద్దు**

**గృహ నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి**

**సమీక్షా సమావేశంలో శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 23 (వార్త సంధ్య) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నిర్దేశించిన గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. గురువారం కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణ శాఖ, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయనమాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ దఫాలుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమకావాల్సిన బిల్లుల విషయంలో ఎదురవుతున్న లోపాలను వెంటనే సరిచేయాలని సూచించారు. ముఖ్యంగా సాంకేతిక సమస్యల కారణంగా బిల్లులు నిలిచిపోకుండా స్థానిక అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. స్థానిక పరిధిలోని సమస్యలను ఇక్కడే పరిష్కరించి, రాష్ట్ర స్థాయిలోని పెండింగ్ అంశాలను సత్వరమే ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణ బిల్లుల విషయంలో పేద లబ్ధిదారులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆయన పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, హౌసింగ్ పిడి రవీంద్రనాథ్, కమిషనర్ సుజాత, ఎంపిడివోలు, తహసీల్దార్లు, గృహనిర్మాణ శాఖా అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆయుష్ వైద్య సేవలపై నేచర్‌క్యూర్ హాస్పిటల్‌లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సమీక్ష చేశారు.





**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 23 :** ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆయుష్ హాస్పిటల్స్, క్లినిక్‌లు, కాలేజీలు, తదితర అంశాలను మంత్రి ఆరా తీశారు.ప్రభుత్వ కాలేజీలు, హాస్పిటళ్ల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు మంత్రి సూచించారు.భారత సంప్రదాయ వైద్య సేవలకు ప్రాచుర్యం కల్పించి, ప్రజలకు ఉపయోగపడేలా ఆయుష్ డిపార్ట్‌మెంట్ పనివిధానం ఉండాలని మంత్రి సూచించారు.ఓపీ, ఐపీ పేషెంట్ల సంఖ్య మరింత పెరగాలన్నారు. అవసరమైన చోట డాక్టర్లు, సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించారు.సిద్ధిపేట, వికారాబాద్, భూపాలపల్లిలోని ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్స్‌లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించి, వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.ఆయుష్ మెడిసిన్ సప్లైలో గ్యాప్ ఉండకూడదని, పేషెంట్లకు అవసరమయ్యే అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రభుత్వ ఆయుర్వేద, హోమియోపతి డాక్టర్లు, సిబ్బంది అటెండెన్స్‌ను స్ట్రిక్ట్‌గా మానిటర్ చేయాలని మంత్రి ఆదేశించారు.డ్యూటీలకు గైర్హాజరయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.సరియైన అనుమతులు, అర్హతలు లేకుండా, ఆయుర్వేద, హోమియోపతి తదితర హాస్పిటళ్లు, క్లినిక్‌లు నడిపిస్తూ, తప్పుడు ప్రకటనలతో ప్రజలను దోచుకుంటున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబును మంత్రి ఆదేశించారు.తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఆయుర్వేద, హోమియోపతి తదితర పేర్లతో నడుస్తున్న క్లినిక్‌లు, హాస్పిటళ్లను తనిఖీ చేయాలని, అవసరమైన అనుమతులు లేని హాస్పిటళ్లపై చర్యలు ప్రారంభించాలని మంత్రి సూచించారు.

## వడదెబ్బతో ఫోటో గ్రాఫర్ మృతి



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 23 (వార్త సంధ్య ) :** మంథని పట్టణానికి చెందిన శ్రీ రామ ఫోటో స్టూడియో యజమాని గంధం నగేష్ (55) వడదెబ్బతో ఆకస్మికంగా మృతి చెందాడు. గురువారం విధినిర్వహణలో ముత్తారం మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి ద్విచక్ర వాహనం పై వెళ్లి కర్ణ వేద కార్యక్రమానికి ఫోటోలు తీసి మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటికి వచ్చి అకస్మాత్తుగా పడిపోయాడు.వెంటనే కుటుంబ సభ్యులు మంథని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అప్పటికప్పుడే మృతి చెందారని వైద్యులు ధ్రువీకరించారు. ఫోటో గ్రాఫర్ మూర్తి పట్ల మంథని పట్టణంలోని ఫోటోగ్రాఫర్ల యూనియన్ నాయకులు దిగ్భాంతి వ్యక్తం

## 100% పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధన చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పోటీ ప్రపంచానికి సిద్ధం చేసే బాధ్యత ఉపాధ్యాయుల పై ఉంది**

**రోజుకు ఒక గంట ఇంట్లో చదవడం తప్పనిసరి -- తల్లిదండ్రుల బాధ్యత**

**ఎల్కలపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలలో పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23( వార్తా సంధ్య ):** వంద శాతం పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి 100% అర్థమయ్యే విధంగా పాఠాలు బోధించాలని, దేశ, రాష్ట్ర స్థాయిలో ఎక్కడైనా పోటీలో ముందుండేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలో అవార్డు లభించిన నేపథ్యంలో ఉపాధ్యాయులపై బాధ్యతలు మరింత పెరిగాయని, విద్యార్థులు బాగా చదువుతున్నారని, గ్రామస్తులు కూడా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.ఉపాధ్యాయులు ఇదే ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల చదువు పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వారి ప్రతిభను వెలికితీయాలని ఉపాధ్యాయులకు సూచించారు.తల్లిదండ్రులు పిల్లలు పాఠశాల నుండి ఇంటికి వచ్చిన తర్వాత చదవడం, రాయడం విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, రోజుకు కనీసం ఒక గంట ఇంట్లో చదివేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని,అందరూ కలిసి పని చేస్తే పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుడిపల్లి శ్రీనివాస్ (ఎన్ఆర్ఐ, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్) రూ.20 వేల విలువైన సౌండ్ సిస్టమ్‌ను పాఠశాలకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ శారద,కవిత, ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం...చైన్ మ్యాన్ రఘుకు ఒక ఇన్‌క్రిమెంట్ నిలిపివేత

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అనధికార గైర్హాజరు భాగంగా రుజువు శాఖాపరమైన విచారణ అనంతరం చర్యలు**

**ప్రభుత్వ ఉద్యోగులు క్రమశిక్షణ పాటించాలని హెచ్చరిక**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్-23( వార్త సంధ్య ) :** విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన చైన్ మ్యాన్ ఈ. రఘు పై శాఖాపరమైన విచారణ పూర్తి చేసి "ఒక ఇన్‌క్రిమెంట్ నిలిపివేత (క్యూములేటివ్ ఎఫెక్ట్ లేకుండా)" శిక్ష విధిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న ఈ. రఘు విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ,అనుమతి లేకుండా జనవరి 13, 2026 నుండి విధులకు గైర్హాజరైనట్లు గుర్తించామని తెలిపారు. పలు మార్లు మెమోలు జారీ చేసినప్పటికీ ఆయన ప్రవర్తనలో మార్పు కనిపించలేదని పేర్కొన్నారు. ఈ ఘటనపై నిర్వహించిన శాఖాపరమైన విచారణలో, జనవరి 13 మరియు 16 తేదీలకు క్యాజువల్ లీవ్ నమోదు చేయబడినట్లు, జనవరి 14, 15 తేదీలు సెలవు దినాలుగా ఉన్నట్లు తేలిందని,అందువల్ల జనవరి 17, 2026 నుండి అనధికార గైర్హాజరు నిర్ధారణకు వచ్చినట్లు వివరించారు. విచారణలో ఆరోపణలు భాగంగా రుజువైన నేపథ్యంలో సంబంధిత అధికారిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.దీననుసరించి, తెలంగాణ సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనల ప్రకారం పై శిక్ష విధించడమే కాకుండా, గైర్హాజరు కాలాన్ని అర్హత గల సెలవులతో సమన్వయం చేసి సర్వీస్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## పిల్లల ఎదుగుదలను నిరంతరం పరిశీలన చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అంగన్వాడి కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచాలి**

**సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్-23( వార్త సంధ్య) :** పిల్లల ఎదుగుదలను నిరంతరం పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలను సూపర్వైజర్లు క్రమం తప్పకుండా సందర్శించాలని,నమోదు చేసిన ప్రతి చిన్నారి హాజరు శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాజరు మెరుగుపరచడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తూ, పోషణ స్థాయిని మెరుగుపరచాలని సూచించారు.ఇండస్ట్రియల్ ప్రాంతాలు, ఇటుక భట్టీలు (బ్రిక్ కిల్న్‌లు) వంటి ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లల వివరాలను సేకరించాలని, ఆ ప్రాంతాల్లో పిల్లలకు అవసరమైన సౌకర్యాలను గుర్తించి పరిశ్రమల ద్వారా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పిల్లల సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని, ముఖ్యంగా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 పై విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఎక్కువ కేసులు అధికారుల దృష్టికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గూడపూర్ గ్రామంలో చలివేంద్రం ప్రారంభం

**-- బాటసారులకు మజ్జిగ పంపిణీ**



**మునుగోడు,,: ఏప్రిల్ -22(వార్త సంధ్య):** ఎండలు మండిపోతున్న నేపథ్యంలో సామాజిక బాధ్యతగా మునుగోడు మండలం లో గూడపూర్ గ్రామంలో రాజీవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నాడు చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలు,బాటసారులు,కూలీలు మరియు ప్రయాణికులకు ఉపశమనం కలిగించేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ,పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,అలాంటి సమయంలో చల్లని నీరు మరియు మజ్జిగ అందించడం ద్వారా వారి దాహార్తిని తీర్చడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలో భాగంగా వందలాది మందికి చల్లని మజ్జిగను పంపిణీ చేశారు.వేసవి కాలం ముగిసే వరకు ఈచలివేంద్రం నిరంతరాయంగా కొనసాగుతుందని అసోసియేషన్ సభ్యులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నన్నూరి సత్తిరెడ్డి రాజీవ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యువత చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**ముక్కు నేలకు రాసి తప్పుకోవాలి**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 ( వార్తా సంధ్య) :** కాళేశ్వరం పై హైకోర్టు తీర్పు సీఎంకు చెంపపెట్టు లాంటిది కాళేశ్వరం ప్రాజెక్టుపై గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలకు హైకోర్టు తీర్పు చెంప పెట్టు లాంటిదని ఆయన వెంటనే రైతాంగానికి బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ డిమాండ్ చేశారు ఈరోజు ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు 94 వేల కోట్ల రూపాయలు ఖర్చయిన ప్రాజెక్టులో లక్ష కోట్ల కుంభకోణం జరిగిందంటూ తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు జస్టిస్ గోస్ట్ కమిషన్ కాదది పీసీసీ ఏర్పాటు చేసిన కమిషన్ అని ఎద్దేవ చేశారు రెండేళ్ల క్రితం ప్రాజెక్టుకు మరమ్మతులు చేపడితే రైతాంగం ఎంతో సంతోషపడే వారని అన్నారు. కేవలం రాజకీయ కక్షతోనే కేసీఆర్ పై తప్పుడు ఆరోపణలు చేశారని హైకోర్టు తీర్పు స్పష్టం చేసిందన్నారు

## జేఎన్టీయూలో రాజకీయ జోక్యం: విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం!

**బిజెవైఎం నాయకుల తీరుపై విద్యార్థి సంఘాల ఆగ్రహం**



**వార్తా సంధ్య కూకట్‌పల్లి:** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం లో రాజకీయ నాయకుల జోక్యం పెరిగిపోతోందని, ఇది సామాన్య విద్యార్థుల పాలిట శాపంగా మారుతోందని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బిజెవైఎం నాయకులైన రామకృష్ణ రెడ్డి, సందీప్ గౌడ్, కుమార్ యాదవ్ వంటి వ్యక్తులు విశ్వవిద్యాలయంలోకి చొరబడి విద్యార్థుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని వారు మండిపడ్డారు.

**వివాదం నేపథ్యం:** ఇటీవల జూనియర్ మరియు సీనియర్ విద్యార్థుల మధ్య జరిగిన చిన్నపాటి వాగ్వాదాన్ని నాయకులు కావాలనే పెద్ద సమస్యగా మార్చారని నేతలు ఆరోపించారు. జూనియర్ విద్యార్థులను ప్రలోభాలకు గురిచేసి సీనియర్లపై పోలీస్ కేసులు పెట్టించారని, ఆ తర్వాత విద్యార్థులు తమ ఫిర్యాదును వెనక్కి తీసుకున్నప్పటికీ, అధికారులపై ఒత్తిడి తెచ్చి దళిత, గిరిజన, బీసీ విద్యార్థులకు హాస్టల్ ప్రవేశం లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**చదువులకు దూరం చేసే కుట్ర:** బడుగు బలహీన వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేసేలా బీజేపీ నాయకులు ఉన్నతాధికారులపై ఒత్తిడి తెస్తున్నారని నేతలు విమర్శించారు.

**హెచ్‌సీయూ తరహాలో మార్చే ప్రయత్నం:** జేఎన్టీయూను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లాగా మార్చే ప్రయత్నం జరుగుతోందని, రోహిత్ వేముల ఉదంతం తరహాలోనే ఇక్కడ కూడా వివక్ష చూపుతున్నారని ఆరోపించారు.

**యూనివర్సిటీ తీరుపై అసహనం:** విద్యార్థులు రాజీ పడిన తర్వాత కూడా చిన్న విషయాలకు కమిటీలు వేసి విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు. "రాజకీయ స్వార్థం కోసం విద్యార్థుల జీవితాలను నాశనం చేయడం దుర్మార్గం. విశ్వవిద్యాలయం పట్ల కనీస పరిజ్ఞానం లేని వ్యక్తులు క్యాంపస్‌లోకి వచ్చి గొడవలు పెట్టడం వల్ల విద్యా సంస్థ ప్రతిష్ట దెబ్బతింటోంది. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం, బంజార విద్యార్థి సంఘం, లంబాడీల ఐక్య వేదిక, బిఆర్ఎస్‌వి మరియు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రాజకీయ నాయకుల ప్రవేశాన్ని అరికట్టి, విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## సంయమనం పాటించండి... సమ్మె విరమించండి

**ఆర్టీసీ కార్మికులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి**



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 23 (వార్త సంధ్య) :** ఆర్టీసీ కార్మికులు సంయమనం పాటించి... సమ్మె విరమించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తప్పకుండా చర్చలు జరుపుతుందని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎలాంటి తొందర పాటు నిర్ణయాలు తీసుకోవద్దని, ప్రాణాలు తీసుకునే అనాలోచిత చర్యలకు పాల్పడి మీ కుటుంబాలకు అన్యాయం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. క్షణికావేశంతో కొత్త సమస్యలు వస్తాయని, ప్రేరేపిత శక్తుల ఒత్తిడికి బలి కావొద్దని కోరారు. కార్మికుల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వెంటనే చర్చలకు ముందుకు రావాలని కార్మిక సంఘాల నేతలకు పిలుపునిచ్చారు. కార్మికులు ఆత్మనిబ్బరంతో ఉండాలని... ప్రభుత్వం తో చర్చల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

## పట్టుదలకు ప్రతిరూపం భగీరథ మహర్షి: వడ్డేపల్లి రాజేశ్వరరావు



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** కార్యదక్షత, కఠోర దీక్ష, సడలని ఆత్మవిశ్వాసంతో పవిత్ర గంగను భువికి తెచ్చిన మహనీయుడు శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి అని రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కొనియాడారు. బుధవారం జగద్గిరిగుట్ట షిరిడి హిల్స్‌లోని సగర సంఘం కార్యాలయంలో నిర్వహించిన భగీరథ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ.. అలుపెరుగని పోరాటం: తన పూర్వీకుల శాప విముక్తి కోసం శివుడిని మెప్పించి, గంగను భూమికి తెచ్చిన భగీరథుని కృషి చరిత్రలో అజరామరమని పేర్కొన్నారు. ఆదర్శప్రాయుడు: కృతయుగం నుండి నేటి వరకు కార్యసాధకులకు ఆయన ఒక గొప్ప స్ఫూర్తి ప్రదాత అని, సగర జాతికి కుల గురువు కావడం విశేషమని అన్నారు.ప్రభుత్వ గుర్తింపు: సర్వ జీవరాశికి ప్రాణాధారమైన గంగను అందించిన మహర్షి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. సగర సంఘం అధ్యక్షులు వేముల సుదర్శన్ సాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్. భీమయ్య సాగర్, కోశాధికారి ఎం. వెంకటరమణ సాగర్ మరియు సగర సంఘం, మహిళా, యువజన విభాగాల సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి జయంతి వేడుకలు




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 23 :** వేడుకల్లో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎంపీ ఈటెల రాజేందర్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, సగర సంఘం నాయకులు ఉప్పరి శేఖర్, ఆస్కానీ మారుతిసాగర్ తదితరులు భగీరథ జయంతి వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి కామెంట్స్... ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడుతున్నాం సగరులు సమస్యల పరిష్కారం కోసం ముందుంటాం కలియుగంలో కూడా భగీరథుని ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగుతున్నాం శివుని తలలో ఉండే గంగను దివి నుంచి భువికి తీసుకువచ్చిన మహానీయులు భగీరథుడు భగీరథ ప్రయత్నం అంటూ నేటి సమాజం ముందుకు సాగుతుంది బసవేశ్వరుడు పనిలోనే దేవుడు ఉన్నారని చెబితే..పని సాధించేవరకు ప్రయత్నం చేయాలని భగీరథుడు చెప్పాడు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే నేటి యువత ప్రేరణగా తీసుకోవాలి భగీరథున్ని దిక్సూచిగా తీసుకొని యువత ముందుకుసాగాలని పిలుపునిస్తున్నాం

vaartha sandhya వార్త సంధ్య తెలుగు దిన పత్రిక నిజం నిర్భయంగా మీ ముందుకు RNI TGTEL/25/A5065

# ఆర్‌టీసీ బంద్ నేపథ్యంలో గోదావరిఖని,మంథని డిపోలను సందర్శించిన డీసీపీ

**శాంతి భద్రతలపై కట్టుదిట్టమైన చర్యలు**

**పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 (వార్త సంధ్య) :** తెలంగాణ రాష్ట్రంలో ఆర్‌టీసీ బంద్ పిలుపు నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని,మంథని ఆర్‌టీసీ డిపోలను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి గురువారం పోలీస్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిపోలలో పరిస్థితులను సమీక్షించి,ఆర్‌టీసీ ఉద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. డీసీపీ మాట్లాడుతూ సమ్మెను ప్రజాస్వామ్యపరమైన హక్కుగా గౌరవిస్తున్నప్పటికీ అది పూర్తిగా శాంతియుత వాతావరణంలోనే నిర్వహించుకోవాలని సూచించారు.బంద్ సమయంలో ఎటువంటి ఉద్రిక్తతలు లేదా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ సహకరించాలని కోరారు.ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించినా, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించినా, అధికారులపై దాడులకు పాల్పడినా అలాంటి వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉద్యోగుల సమస్యలను శాంతియుతంగా వ్యక్తపరచాలని, చట్టాన్ని గౌరవిస్తూ ప్రవర్తించాలని సూచించారు. సమ్మె కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రైవేట్ డ్రైవర్లు తాత్కాలికంగా విధుల్లో చేరినా, అలాగే ఆర్‌టీసీ డ్రైవర్లు తిరిగి డ్యూటీలో చేరినా వారికి ఎటువంటి బెదిరింపులు లేకుండా పోలీస్ శాఖ తరఫున పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు.డిపో పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన డీసీపీ, విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.డిపో,బస్ స్టాండ్ పరిసరాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలపై వెంటనే స్పందించాలని సూచించారు.ఆర్‌టీసీ సిబ్బంది మరియు ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.బంద్ సందర్భంగా ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని, వదంతులను నమ్మకూడదని, ఎటువంటి సమస్యలు గమనించిన వెంటనే పోలీస్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్శనలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, మంథని సీఐ బి.రాజు, ఎస్సైరమేష్, ఆర్‌టీసీ డీఎంలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రన్నర్ సొసైటీ ఆధ్వర్యంలో మే 2 న నిర్వహించే 10 కే రన్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 ( వార్తా సంధ్య ) :** తెలంగాణ రన్నర్ సొసైటీ ఆధ్వర్యంలో మే 2న నిర్వహించే 10 కే రన్ విజయవంతం చేయాలని తెలంగాణ రన్నర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డిలో మీడియా సమావేశంలో మాట్లాడడం జరిగింది. రన్నర్ సొసైటీ ముఖ్య ఉద్దేశం ఫిట్ తెలంగాణ అని అన్నారు. పరుగు పై ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలని సూచించారు. తెలంగాణ వ్యాప్తంగా రన్నర్ సొసైటీ పూర్తిస్థాయిలో పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రన్ నిర్వహిస్తున్నామన్నారు. కామారెడ్డి జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ రన్ లో పాల్గొనే వాళ్లు వెబ్సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అదేవిధంగా ఫోన్ ద్వారా కూడా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రీతం రెడ్డి, కామారెడ్డి రైస్ డైరెక్టర్ పున్న జోష్ణ తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ భక్తులకు వంట సామాగ్రి పంపిణీ చెల్లాపూర్‌లో మత సామరస్యానికి నిదర్శనం



**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 23(వార్త సంధ్య ) :** దుబ్బాక మున్సి పల్ పరిధిలోని చెల్లా పూర్ వార్డులో మత సామ రస్యం ప్రతిఫలించింది. బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మహమ్మద్ షాదుల్ హనుమాన్ భక్తుల సౌకర్యార్థం శాశ్వత వంట సామాగ్రిని అందజేశారు. భక్తుల అవసరాలను గుర్తించి చేసిన ఈ సహాయానికి హనుమాన్ భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రార్థిస్తూ షాదుల్ గారు మరియు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా జరిగిన ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

# సిద్దిపేటలో బేకర్ హ్యూస్ : 'మేడ్ ఇన్ తెలంగాణ'కు అంతర్జాతీయ గుర్తింపు!




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 23. :** సిద్దిపేట జిల్లా ములుగు మండలం తునికి బొల్లారం టీజీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ లోని "ఆజాద్ – సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ & ఇన్నోవేషన్ సెంటర్"లో 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన "ది ఎక్స్ క్లూజివ్ లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ బేకర్ హ్యూస్"ను గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఎనర్జీ టెక్నాలజీ కంపెనీ "బేకర్ హ్యూస్"...ఆయిల్ ఫీల్డ్ సర్వీసెస్& ఎక్విప్ మెంట్(వోఎఫ్ సీఈ), ఇండస్ట్రియల్ & ఎనర్జీ టెక్నాలజీ(ఐఈటీ), టెక్నాలజీ & డిజిటల్ సొల్యూషన్స్ తదితర రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. తాజాగా ప్రారంభమైన ఈ యూనిట్ లో బేకర్ హ్యూస్.... ఇండస్ట్రియల్ & ఎనర్జీ టెక్నాలజీ విభాగానికి అవసరమైన హై ప్రెసిషన్ ఉత్పత్తులు తయారవుతాయి. కొత్తగా 230 హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ కి ఉపాధి లభిస్తుంది. తయారీ రంగంలో "మేడ్ ఇన్ తెలంగాణ" మరింత విశ్వవ్యాప్తం అవుతుంది.

# మిర్ దొడ్డి మండల కేంద్రంలో ఘనంగా పోషణ పక్షం ముగింపు కార్యక్రమం



**దుబ్బాక ప్రతినిది ఏప్రిల్ 23(వార్త సంధ్య ) :** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ దుబ్బాక ఆధ్వర్యంలో మిర్ దొడ్డి మండల కేంద్రంలోని మహిళా శక్తి (ఐకెపి) భవన్‌లో పోషణ పక్షం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏప్రిల్ 9 నుంచి 23 వరకు నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమాల ముగింపుగా ఈ సెక్టార్ స్థాయి సమావేశం జరిగింది. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించగా, ఎంపిడిఓ గణేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ చంద్రకళ, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్ మాట్లాడుతూ, ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం, చిరుధాన్యాలు, ఆకు కూరల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గర్భధారణ నుంచి పిల్లల రెండేళ్ల వయస్సు వరకు ఉండే 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే ఆరోగ్య లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపసర్పంచ్ కర్ణాకర్ మాట్లాడుతూ అంగన్వాడీ సేవలు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఇలాంటి కార్యక్రమాలు అవగాహన పెంచుతాయని తెలిపారు. బేటి బచావో బేటి పడావో పథకం కింద గర్ల్ చైల్డ్ బేబీ కిట్ల పంపిణీపై సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా మహిళా సాధికారిత కేంద్రం కోఆర్డినేటర్ వాసవి మాట్లాడుతూ ఆడపిల్లల ప్రాముఖ్యతను వివరించి, బాలింతలకు బేబీ కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎంపిడిఓ గణేష్ రెడ్డి గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య సలహాలు పాటిస్తూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించి, చివరగా పోషణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం దందా

## : దాడులే డ్రామా..? అధికారులపై తీవ్ర అనుమానాలు




**సీజ్ చేసిన బియ్యం గమ్యం ఏమిటి? సెటిల్మెంట్ల ఆరోపణలు వెల్లువ**

**దాడుల తర్వాత మళ్లీ దందా వ్యవస్థపై ప్రశ్నలు**

**హైదరాబాద్, వార్త సంధ్య, ఏప్రిల్ 22:** తెలంగాణ రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. పేదలకు అందాల్సిన బియ్యం అక్రమ మార్గాల్లో ఇతర రాష్ట్రాలకు తరలించబడుతుండటం, బ్లాక్ మార్కెట్‌లో విక్రయించబడటం వంటి అంశాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. అధికారుల దాడులు జరుగుతున్నప్పటికీ, అవి సమస్యకు శాశ్వత పరిష్కారంగా మారుతున్నాయా? లేక కేవలం చూపు కోసం మాత్రమే జరుగుతున్నాయా? అనే అనుమానాలు ప్రజల్లో బలపడుతున్నాయి.

ఇటీవల రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు భారీ ఎత్తున దాడులు నిర్వహించారు. రాయపోల్ మండలం రామారం, మంగళపల్లి (బొంగులూరు గేట్), చంపాపేట, పెద్ద అంబర్పేట, ఇబ్రహీంపట్నం వంటి ప్రాంతాల్లో ఒక్కో గోదాంలో దాదాపు పదిలక్షల రూపాయలకు పైగా విలువైన రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ దాడులు మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం కావడంతో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్న భావన ఏర్పడింది.

అయితే, ఆశ్చర్యకరంగా దాడులు జరిగిన రెండు రోజులకే అదే ప్రాంతాల్లో మళ్లీ అక్రమ రవాణా ప్రారంభమవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇదే పరిస్థితి పునరావృతం కావడం ప్రజల్లో అనుమానాలను మరింత పెంచుతోంది. "ఇది సాధారణ వ్యవహారం కాదు. దాడుల తర్వాత కూడా అదే దందా కొనసాగుతుంటే, దాని వెనుక అధికారుల నిర్లక్ష్యం లేదా కుమ్మక్కు ఉన్నట్టే కదా?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

### 'సీజ్' అయిన బియ్యం ఎక్కడికి?

దాడుల సమయంలో స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని ప్రభుత్వ గోదాములకు తరలించాల్సి ఉంటుంది. కానీ ఈ ప్రక్రియలో పారదర్శకత కనిపించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కొందరు స్థానికులు చెబుతున్న ప్రకారం, సీజ్ చేసిన బియ్యం కొన్నిసార్లు అక్కడికక్కడే సెటిల్మెంట్ పేరుతో వదిలేస్తున్నారనే ప్రచారం ఉంది. ఈ ఆరోపణలు నిజమైతే, ఇది కేవలం అవినీతి సమస్య మాత్రమే కాదు, ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం కలిగించే అంశం కూడా అవుతుంది.

ప్రభుత్వం పేదల కోసం సరఫరా చేసే బియ్యం తిరిగి మాఫియా చేతుల్లోకి వెళ్తే, అది సంక్షేమ వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసే పరిణామంగా మారుతుంది. అందుకే సీజ్ చేసిన బియ్యం నిల్వ,



రవాణా, వినియోగంపై పూర్తి పారదర్శకత అవసరమని ప్రజలు కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యమా? లేక కుమ్మక్కా?

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని జిల్లాల్లో ఈ రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందనే సమాచారం వినిపిస్తోంది. ముఖ్యంగా సివిల్ సప్లై శాఖ అధికారుల పాత్రపై అనేక అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. దాడు లు చేసిన తర్వాత పర్యవేక్షణ లేకపోవడం, నిర్వాహకులతో తాయిలాలు



తీసుకుంటున్నారనే ఆరోపణలు, నెలనెలా వాటాలు తీసుకుంటున్నారనే గుసగుసలు ఖత్రీశ్రీ ప్లవవవ ఖతీవ తీుఅంఅఅస్త్ర ఒవతీఅశీబం ఎశీఅఎవతీఅం ఖఎశీఅస్త్ర్ ప్లవ జూబఎత్రీఅఎ.

ఒక్కసారి దాడి చేసి ఫోటోలు తీసి, మీడియా ముందు చూపించి తర్వాత మౌనం వహించడం ఎందుకు? అనే ప్రశ్నకు ఇప్పటివరకు సరైన సమాధానం లభించడం లేదు. ఈ పరిస్థితి మాఫియాకు మరింత బలం చేకూరుస్తోందని నిపుణులు అంటున్నారు.

### ఒక్కసారి దాడిడ తర్వాత మౌనం?

దాడుల తర్వాత నిరంతర పర్యవేక్షణ ఉండాలి. కానీ వాస్తవ పరిస్థితుల్లో అది కనిపించడం లేదు. దాడి జరిగిన వెంటనే కొద్ది రోజుల పాటు కార్యకలాపాలు నిలిచిపోయినట్లు కనిపించినా, తరువాత మళ్లీ యథావిధిగా కొనసాగుతున్నాయి. ఇది అధికార వ్యవస్థలో లోపాలను బహిర్గతం చేస్తోంది.

"రెండు రోజులు ఆగి మళ్లీ ప్రారంభించండి" అన్నట్టుగా అక్రమ వ్యాపారం నడుస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇది సాధారణ నిర్లక్ష్యం కాదని, దాని వెనుక వ్యవస్థపరమైన సమస్యలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు.

### పునరావృతమవుతున్న అక్రమాలు

రేషన్ బియ్యం పేదలకు అందాల్సిన ప్రాథమిక హక్కు. కానీ అదే బియ్యం అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించడం, బ్లాక్ మార్కెట్‌లో అమ్మడం వంటివి నిరంతరం జరుగుతుండడం బాధాకరం. దాడులు జరిగిన ప్రాంతాలే మళ్లీ అక్రమ రవాణా కేంద్రాలుగా మారడం చూస్తే, వ్యవస్థలో లోపాలు ఎంత తీవ్రమో అర్థమవుతోంది.

ఈ అక్రమ రవాణా వెనుక పెద్ద మాఫియా నెట్‌వర్క్ పనిచేస్తోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ స్థాయి నుంచి నగర స్థాయి వరకు విస్తరించిన ఈ నెట్‌వర్క్‌ను అణచివేయాలంటే కేవలం దాడులు సరిపోవని, సమగ్ర చర్యలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

### కఠిన చర్యలు తప్పనిసరి

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు కోరుకుంటున్నది స్పష్టంగా ఉందినిరంతర దాడులు, పారదర్శక వ్యవస్థ, కఠిన చర్యలు. దాడుల్లో పట్టుబడిన బియ్యం వివరాలను ప్రజలకు వెల్లడించాలి. వాటి నిల్వ, రవాణా పై పూర్తి సమాచారం ఇవ్వాలి. అక్రమాలకు పాల్పడే నిర్వాహకులతో పాటు, వారిని ప్రోత్సహించే అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి.

కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షలు విధించకపోతే ఈ దందా ఎప్పటికీ ఆగదని ప్రజలు భావిస్తున్నారు. అదే సమయంలో, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

### ప్రభుత్వం స్పందిస్తుందా?

రేషన్ బియ్యం అక్రమ రవాణా కేవలం ఒక ప్రాంత సమస్య కాదు. ఇది తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెద్ద సమస్య. ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి, స్వతంత్ర విచారణ జరిపించి నిజానిజాలు బయటపెట్టాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

పేదల హక్కులపై జరుగుతున్న ఈ దోపిడీని అరికట్టడం ప్రభుత్వ బాధ్యత. లేకపోతే సంక్షేమ పథకాలపై ప్రజల నమ్మకం దెబ్బతింటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది

# వార్త సంధ్య ప్రత్యేక కథనానికి అధికారుల్లో చలనం

**వార్త సంధ్య ఎఫెక్ట్:**

**పలివెల వద్ద మార్కెట్‌లో తూకం లోపాలపై స్పందన,**

**రైతులకు న్యాయం చేస్తానని శంకర్ భరోసా**




వార్త సంధ్య

పలివెల వద్ద మార్కెట్‌లో భారీ అవినీతి బహిర్గతంతూకం పేరుతో రైతులపై దోపిడి వేలల్లో నష్టం

వార్త సంధ్య ప్రత్యేక కథనం

మునుగోడు :ప్రతినిధి,వార్త సంధ్య,ఏప్రిల్ 23: మునుగోడు మండలం లో పలివెల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో తూకం లోపాలపై రైతులు వ్యక్తం చేసిన ఆవేదనకు స్పందనగా అధికారుల్లో చలనం కనిపించింది.ఈ అంశంపై వార్త సంధ్యలో ప్రత్యేక కథనం ప్రచురితమైన నేపథ్యంలో అధికారులు హుటాహుటిన మార్కెట్‌కు చేరుకుని రైతుల నుంచి వివరాలు సేకరించారు.రైతుల ఆరోపణల ప్రకారం,తాలు పట్టిన రైతులు మరియు తాలు పట్టని రైతుల మధ్య తూకం విధానంలో వ్యత్యాసం ఉన్నదని,నిబంధనలకు విరుద్ధంగా అధికంగా తూకం వేస్తున్నారని తెలిపారు. సాధారణంగా తాలు పట్టిన రైతుల వద్ద కిలోకు 40.700 గ్రాములు,తాలు పట్టని రైతుల వద్ద 41.700 గ్రాములు మాత్రమే తూకం వేయాల్సి ఉండగా,ప్రస్తుతం తాలు పట్టిన రైతుల వద్ద కిలోకు 42.200 గ్రాములు తూకం వేస్తున్నారని పేర్కొన్నారు.దీంతో రైతులకు నష్టం కలుగుతోందని,తమ పంటకు సరైన ధర అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో శంకర్ పలివెల వడ్ల మార్కెట్‌ను సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడారు. తాలు పట్టిన రైతుల సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన,తూకం విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి వెంటనే స్పందించారు.రైతులకు న్యాయం జరగాల్సిందేనని స్పష్టం చేస్తూ,సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సరైన తూకం విధానం అమలు కావాలని,ఎలాంటి అక్రమాలు జరగకుండా కఠినంగా పర్యవేక్షిస్తామని తెలిపారు.రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా చూస్తామని,ఎవరూ రైతులను మోసం చేయకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలను వివరించి,తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు. శంకర్ స్పందనపై సంతృప్తి వ్యక్తం చేస్తూ,తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు.పలివెల వడ్ల కొనుగోలు కేంద్రంలో తూకం లోపాలపై త్వరలో స్పష్టత తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

# మా ఇంటి మహాలక్ష్మి కార్తీక అక్క శ్రీమంతం కానుక



**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 23(వార్త సంధ్య ) :** దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామంలో "మా ఇంటి మహాలక్ష్మి" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టీమ్ కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ 8 నెలలు దాటిన గర్భిణీ స్త్రీలకు చీర సార్లతో పాటు పోషకాహార న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా కొమ్ము లక్ష్మి కి ప్రత్యేకంగా న్యూట్రిషన్ కిట్ అందించారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలని, ప్రసవ సమయంలో తల్లి బిడ్డలు సురక్షితంగా ఉండాలని, పండంటి బిడ్డ జన్మించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాతకోటి పద్మా వెంకటేష్, పాతకోటి రాజు ప్రవీణ్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## మా ఇంటి మహాలక్ష్మి కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు



దుబ్బాక ప్రతినిది ఏప్రిల్ 23(వార్త సంధ్య ) : దుబ్బాక నియోజకవర్గంలో గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని "మా ఇంటి మహాలక్ష్మి" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 8 నెలలు దాటిన గర్భిణీ స్త్రీలకు చీర సార్లతో పాటు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. టీమ్ కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అక్బర్పేట్ భూంపల్లి మండలం అల్మా స్పూర్ గ్రామంలో మండల ఉమా గారికి న్యూట్రిషన్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండి, ప్రసవ సమయంలో బలంగా ఉండాలని, తల్లి–బిడ్డలు క్షేమంగా ఉండాలని ఆశిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీరపురం పద్మ మల్లేశం, మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నరసింహ రెడ్డి, దుబ్బరాజా గౌడ్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ఎంపీ రఘునందన్ రావు సంఘీభావం







**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 23(వార్త సంధ్య ) :** దుబ్బాక ఆర్టీసీ డిపో వద్ద తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు మద్దతుగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొన్న ఆయన, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాటానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు వివిధ డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మెకు దిగిన నేపథ్యంలో ప్రజా రవాణా సేవలు ప్రభావితమ వుతున్నాయి.

# ఎల్బీనగర్ - హయత్ నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ తో లక్షల మంది వాహనదారులకు,ప్రయాణికులకు ఉపశమనం లభిస్తుంది

**నిత్యం యాక్సిడెంట్స్ జరుగుతున్న ఈ రహదారిని యాక్సిడెంట్స్ ఫ్రీ మార్గంగా చేయాలని సంకల్పించాం**

**అతి త్వరలో సాంక్షన్స్ చేసుకొని,టెండర్లు పిలిచేలా అధికారులు ఏర్పాట్లు చేయాలి..**

**వచ్చే వారం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీనీ కలుస్తా - ఉన్నత స్థాయి సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**ఒకే వర్క్ ఏజెన్సీకి డబుల్ డెక్కర్ కారిడార్ నిర్మాణ పనులు**

**అప్పగిస్తే పనులు సమాంతరంగా జరిగే అవకాశం ఉందని సమావేశంలో చర్చ**

**హెచ్ ఎమ్ ఆర్ ఎల్ నుండి కాన్సెంట్ ఇచ్చేందుకు అంగీకరించిన చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్**

**డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు తమ వార్షిక ప్రణాళికలో ఇప్పటికే పొందుపర్చామని తెలిపిన రీజినల్ ఆఫీసర్**



హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 23 : హైదరాబాద్(సచివాలయం): ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ ఆల్ ఇండియా రేడియో స్టేషన్ వరకు నిర్మించతలపెట్టిన 7.1 కి.మీ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గురువారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సుదీర్ఘంగా సుమారు 4గంటల పాటు జరిగిన ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు,ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్,హెచ్ ఎం ఆర్ ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆనంద మోహన్,ఆర్ అండ్ బి సి.ఈఎన్ హెచ్ ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిత్యం యాక్సిడెంట్స్ జరిగే ఈ ప్రాంతంలో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని సంకల్పించిందని మంత్రి అన్నారు. సుమారు 941 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్ట్ లో రాష్ట్ర వాటాగా 200కోట్లు ఇచ్చేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. నాగపూర్ తర్వాత ఇండియాలో చేపట్టే రెండో పెద్ద ప్రాజెక్ట్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఎల్బీనగర్,హయత్ నగర్ ప్రాంతాల్లోని 54 కాలనీల్లో నివసించే సుమారు 20లక్షల మంది ప్రజలకు పెద్ద ఉపశమనం లభిస్తుందని,హైదరాబాద్ – విజయవాడ దారిలో రాకపోకలు సాగించే లక్షల మంది 15నిమిషాల్లోపే సిటీ క్రాస్ చేస్తారని అన్నారు. ఎన్ హెచ్ 65 రూట్ లో ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు విపరీతమైన రద్దీ ఏర్పడి,రోడ్ క్రాస్ చేసేటప్పుడు నిత్యం యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే సమీప కాలనీల్లో నివసించే ప్రజలు కింద సర్వీస్ రోడ్డు ద్వారా సులువుగా రోడ్డు దాటవచ్చు అని,ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తొలగిపోతాయని చెప్పారు. దీనికి వీలైనంత త్వరగా సాంక్షన్స్ చేసుకొని,టెండర్ ప్రక్రియ పూర్తి చేసేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు వార్షిక ప్రణాళికలో ఇప్పటికే పొందుపర్చామని =.ూ కృష్ణ ప్రసాద్ తెలిపారు. కింద సర్వీస్ రోడ్డు, మధ్యలో జాతీయ రహదారి,పైన మెట్రో రైలు నిర్మాణం నేపథ్యంలో సాంకేతికంగా పిల్లర్ ఫౌండేషన్,స్ట్రక్చర్స్, మెట్రో స్టేషన్స్ వంటి అంశాలపై చర్చించారు. పూర్తి నాణ్యతతో బలమైన పిల్లర్లు, రెగ్యులర్ ఎలివేటెడ్ కారిడార్ కంటే పటిష్టంగా,వెడల్పుగా డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్లు నిర్మించాలని ఈ సందర్భంగా చర్చించారు. ఈ నేపథ్యంలో ఒకే వర్క్ ఏజెన్సీ నిర్మాణ పనులు చేపడితే సమన్వయలోపం లాంటి ఇబ్బంది లేకుండా..త్వరగా పూర్తి చేసేందుకు వీలుగా ఉంటుం దనే అభిప్రాయం మంత్రి వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు మానిటరింగ్ చేయడానికి వీలుగా ఉంటుందనీ, పనులు కూడా సమాంతరంగా జరుగుతాయని మంత్రితో అధికారులు తమ అభిప్రాయాలను చెప్పారు. మంత్రి సూచన మేరకు అందుకు అనుగుణంగా నవీ=ూ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆనంద్ మోహన్ ప్రాజెక్ట్ కన్సెంట్ ఇచ్చేందుకు అంగీకరించారు. కన్సల్టెన్సీని పిలిచి డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ తయారు చేయాలని నిర్ణయి ంచారు. అధికారులు తమ స్థాయిలో ఉన్న పనులు త్వరగా పూర్తి చేస్తే.. వచ్చే వారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పనులు వెంటనే ప్రారంభించేలా విజ్ఞప్తి చేస్తానని చెప్పారు.

# ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా బరువు తగ్గడంలేదా.. తేనెను ఇలా వాడితే.. ఈజీగా తగ్గిపోతారు..!







మారిన ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్థమైన జీవనశైలి కారణంగా ఈ మధ్య కాలంలో చాలా మంది అధిక బరువు, ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. ముఖ్యంగా ఆహారపు అలవాట్ల కారణంగానే ఎక్కువ మంది అధిక బరువు, బెల్లీ ఫ్యాట్ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే, బరువు తగ్గడానికి చాలా మంది రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు ఆహారంలో మార్పులు చేసుకుంటే.. మరికొందరు ఎక్సర్ సైజులు, జిమ్‌ల చుట్టూ తిరుగుతున్నారు. అయితే, చాలా మందిలో ఎక్కువ మార్పు కనిపించడం లేదు. ఎన్ని ప్రయత్నాలు చేసినా బరువు తగ్గలేకపోతున్నారు. అలాంటి వారికి కొన్ని ఇంటి చిట్కాలు అద్భుత మేలు చేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనే ప్రయత్నంలో ఉన్నవారు తేనె తీసుకోవడం వల్ల బరువు ఈజీగా తగ్గుతారని అంటున్నారు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం...

తేనెలో విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. బరువుని కంట్రోల్ చేసుకోవాలనుకునే వారికి ప్రాసెస్డ్ షుగర్ కంటే తేనె బెస్ట్ ఆప్షన్ అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తేనెలోని గుణాలు శరీరానికి చాలా మంచివి. నీరసంగా ఉన్నప్పుడు ఒక టీ స్పూన్ తేనె తింటే చాలు సమస్య ఇట్టే తగ్గిపోతుందని నిపుణులు చెబుతున్నారను. అందుకకు దీనిని నేచరల్ ఎనర్జీ బూస్టర్ అంటారు.

తేనెని తీసుకుంటే మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల జీర్ణశక్తి సరిగ్గా పెరిగి మనం తీసుకున్న ఆహారాన్ని బాడీ సరిగ్గా అబ్జార్బ్ చేసుకుంటుంది. దీంతో పోషకాలు అందుతాయి. బరువు కూడా తగ్గుతారు. తేనె తీసుకోవడం వల్ల అధిక క్యాలరీలు కలిగిన స్వీట్లపై కోరికలు తగ్గుతాయి. తేనెలో ఉండే కార్బోహైడ్రేట్లు త్వరిత శక్తిని అందజేస్తాయి.

ప్రతిరోజూ గోరు వెచ్చని నీటిలో తేనె వేసుకోవాలి. జీవక్రియను మెరుగ్గా చేసేందుకు తేనెని ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో కలిపి తీసుకోవచ్చు. దీనిని తీసుకోవడం వల్ల ఆకలి, ఎక్కువగా తినాలన్న కోరికలను తగ్గిస్తుంది. ఇది కేలరీలు తీసుకోకుండా చూస్తుంది.

తేనె తీసుకుంటే జీర్ణ వ్యవస్థ క్లీన్ అవుతుంది. ఇది నేచరల్ ప్రోబయోటిక్‌గా పనిచేస్తుంది. దీంతో బాడీ నుండి టాక్సిన్స్ బయటికెళ్ళిపోతాయి. దీంతో బరువు తగ్గడమే కాదు.. మన బాడీలో వ్యాధికారకాలన్నీ బయటికి వెళ్తాయి. ప్రతిరోజూ గోరు వెచ్చని నీటిలో తేనె వేసుకుని తీసుకోవటం వల్ల బరువు తగ్గుతారు.

తేనె తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యానికి కూడా మంచిది. తిన్న తర్వాత గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, తేనె వేసుకుని తీసుకోవటం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, ఒక గ్లాసు గోరు వెచ్చని పాలలో తేనెను కలిపి తీసుకోవటం వల్ల వేగంగా బరువు తగ్గడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# తెలుగింటి వంటకాలతో 35 K Gల బరువు తగ్గిన కుర్రోడు.. వీడియో చూశారా?

నేడు జీవితం ఒక దిశలో కదులుతుంటే, శరీరం మరో దిశలో కదులుతోంది. ఈ ఒత్తిడితో కూడిన జీవితంలో శరీర ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను జాగ్రత్తగా చూసుకోవడం అంత సులువుకాదు. ఈ రెండింటినీ సమతుల్యంగా ఉంచడం కష్టమని అనుకునేవారు లేకపోలేదు. కొంత మంది ప్రతిరోజూ గంటల తరబడి కసరత్తులు చేసినా.. నేటి కాలంలో యువత ఎదుర్కొంటున్నఅతి ముఖ్యమైన సమస్యల్లో ఉభకాయం ఒకటి. నేడు జీవితం ఒక దిశలో కదులుతుంటే, శరీరం మరో దిశలో కదులుతోంది. ఈ ఒత్తిడితో కూడిన జీవితంలో శరీర ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను జాగ్రత్తగా చూసుకోవడం అంత సులువుకాదు. ఈ రెండింటినీ సమతుల్యంగా ఉంచడం కష్టమని అనుకునేవారు లేకపోలేదు. కొంత మంది ప్రతిరోజూ గంటల తరబడి కసరత్తులు చేసినా.. ఎంత మాత్రం ప్రయోజనం ఉండదు. ఇలాంటి వారు తమ షెడ్యూల్‌లో కొన్ని మార్పులు చేసుకుంటే తేలికగా బరువు తగ్గొచ్చని ఓ యువకుడు చెబుతున్నాడు. సప్లిమెంట్లు, కఠినమైన ఆహార నియమాలు పాటించకుండానే సహజ పద్ధతుల్లో 35 కిలోగ్రాముల బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఫిట్‌నెస్ బ్లాగర్ %ూ%జితిన్ ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో షేర్ చేశాడు. తాను ఏ విధంగా బరువు తగ్గాడో ఆ వివరాలు ఇందులో నెటిజన్లతో పంచుకున్నాడు. ముఖ్యంగా ప్రోటీన్ అధికంగా ఉండే దక్షిణాది అల్పాహారాలను తీసుకోవడం ద్వారా బరువు తగ్గడం సాధ్యమైందని జితిన్ వివరించాడు. సాధారణంగా ప్రతిరోజూ చేసే వంటలతో తన బరువు తగ్గే రహస్యాన్ని వెల్లడించాడు. అనవసరమైన పద్ధతులను ఉపయోగించకుండా సహజ ఆహారాలను ఉపయోగించడం ద్వారా అతను బరువు తగ్గాడట. ఈ వీడియో జితిన్ ఏడు శాఖాహార ఆహారాలను ప్రస్తావించాడు. రుచికరమైన, సులభంగా తయారు చేయగల వంట పద్ధతులను కూడా ఇందులో ప్రస్తావించాడు. దీని గురించి ఇక్కడ మరింత చూడండి.



### పనీర్ స్టఫ్డ్ గోధుమ దోస

మీరు ప్రతిరోజూ దోస తినే అలవాటు ఉంటే, బియ్యం పిండి దోసకు బదులుగా గోధుమ దోస తయారు చేసుకోండి. పనీర్ మసాలా, ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కొత్తిమీర వేసి చట్నీ తయారు చేసుకుని, గోధుమ దోసతో దీన్ని తింటే, భలే రుచిగా ఉంటుంది. శరీరానికి కూడా మంచిది. ఇది దాదాపు 18 గ్రాముల ప్రోటీన్, 300 కేలరీలను అందిస్తుంది. బరువు తగ్గేటప్పుడు కండరాలు బాధపడకుండా కూడా ఇది నివారిస్తుంది.

### గుడ్డు మసాలాతో రాగి రోటీ

ఈ వంటకం మాంసాహారులకు మంచిది. ఉల్లిపాయ, టమోటా, గుడ్డు మసాలాతో రెండు ఉడికించిన గుడ్లు వేసి తయారు చేసుకోవాలి. అలాగే రాగి, బజ్రా లేదా జోవర్‌తో తయారు చేసిన రాగి రోటీ కూడా ఆరోగ్యానికి మంచిది. ఇందులో 18 గ్రాముల ప్రోటీన్, 230 కేలరీలు మాత్రమే ఉంటాయి. రాగిలోని అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణ ప్రయోజనాలను పెంచుతుంది.

### శనగ పిండి దోస విత్ పుదీనా చట్నీ

శనగ పిండి (బేసన్) తో తయారుచేసిన క్రిస్పీ దోస రుచికరమైన అల్పాహారం. అల్లం, పచ్చిమిర్చి, కొత్తిమీరను పిండిలో కలిపి తయారు చేసుకోవాలి. పెరుగుతో చేసిన పుదీనా చట్నీ శనగపిండి దోసతో కలిపి తినవచ్చు. ఇందులో 12 గ్రాముల ప్రోటీన్, 240 కేలరీలు ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది.

# అన్ని రోగాలకు ఒక్కటే మందు.. 30 రోజులు తాగి చూడండి.. ఆ తర్వాత




బాడీలో మెటబాలిజం పెరుగుతుంది. దీంతో మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్ చర్మం సాగే గుణాన్ని ప్రోత్సహిస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతోపాటు జుట్టు నల్లగా మారుతుంది. క్రమం తప్పకుండా ఏబీసీ జ్యూస్ తాగుతూ ఉండటం వల్ల యవ్వనంగా కనిపిస్తారు. యాపిల్, బీట్ రూట్, క్యారెట్ కలిపి చేసే దాన్నే ఏబీసీ జ్యూస్ అంటారు. ప్రతిరోజూ ఈ జ్యూస్ తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ ఏబీసీ జ్యూస్ ను తాగితే రోగ నిరోధక శక్తి స్థాయిలు అమాంతం పెరుగుతాయి. అలాగే శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ల నిల్వ పెరుగుతుంది. ఈ మూడింటితో చేసే జ్యూస్ లో యాంటీ-ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ-రాడికల్స్‌తో పోరాడి ఆక్సీకరణ ఒత్తిడిని నియంత్రిస్తాయి. ఈ జ్యూస్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణ సంబంధ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఏబీసీ జ్యూస్ తీసుకోవటం వల్ల శరీరంలో తెల్ల రక్త కణాలు ఉత్పత్తి కూడా పెరుగుతుంది. రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. ఈ జ్యూస్ చర్మానికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. చర్మానికి సహజమైన రంగును ఇస్తాయి. చర్మంలో ఉన్న టాక్సిన్స్, మురికిని వదిలేస్తాయి. ఫలితంగా చర్మం కాంతివంతంగా మారుతుంది.

బరువు తగ్గాలనుకునే వారికి ఏబీసీ జ్యూస్ ఎంతో మేలు చేస్తుంది. దీనిలోని ఫైబర్ లక్షణాలు రోజంతా మిమ్మల్ని తక్కువ ఆహారం తినేలా చేస్తాయి. ఫలితంగా బరువు నియంత్రణలో ఉంటుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. తీవ్రమైన అలసట, నీరసం ఉన్నవారు ఈ జ్యూస్‌ను తాగితే శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. బాడీలో మెటబాలిజం పెరుగుతుంది. దీంతో మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్ చర్మం సాగే గుణాన్ని ప్రోత్సహిస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతోపాటు జుట్టు నల్లగా మారుతుంది. క్రమం తప్పకుండా ఏబీసీ జ్యూస్ తాగుతూ ఉండటం వల్ల యవ్వనంగా కనిపిస్తారు.

## అలోవీరాతో అద్భుత ప్రయోజనాలు..
# ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



అలోవీరా ఆంత్రాక్వినోన్స్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇవి మలబద్ధకానికి ప్రకృతి ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలోవీరాతో మీ జుట్టు మెరుస్తూ, స్మూత్‌గా మారిపోతుంది. జుట్టు రాలిపోయేవారు ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలుంటాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి అలోవీరాతో అనేక ప్రయోజనాలు ఉంటాయి. చర్మ సమస్యలతో పాటు డయోబెటిస్ రోగులకు అలోవీరా అద్భుతంగా పని చేస్తుంది. జిడ్డు చర్మంతో చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. ఇలాంటి వారు కలబంద ఆకుని నీళ్లలో కాసేపు మరిగించి దాన్ని పేస్ట్‌లాగా వాడుకోవచ్చు. ఇలాంటి ఫేస్ మాస్క్‌తో మంచి ఫలితం ఉంటుంది. ముఖంలో ట్యాన్ సమస్యకు కూడా అలోవీరాతో చెక్ పెట్టొచ్చు. అలోవీరా గుజ్జును నిమ్మరసం, పసుపు వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో ట్యాన్ సమస్య తగ్గుతుంది. అలోవీరాను పచ్చిగా లేదా జ్యూస్ గా కూడా తీసుకోవచ్చు. ఫలితంగా చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంటాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అలోవీరా జ్యూస్ ద్వారా విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. మంచి ఆరోగ్య ఫలితాలు అందుతాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి. గుండె సంబధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంతో పాటు రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలోనూ అలోవీరా జ్యూస్ అద్భుత మేలు చేస్తుంది. అలోవీరా ఆంత్రాక్వినోన్స్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇవి మలబద్ధకానికి ప్రకృతి ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలోవెరా గుజ్జునూ.. కొబ్బరి నూనెతో కలిపి తలకు పట్టిస్తే మంచి మేలు చేస్తుంది. దీంతో జుట్టు రిపేర్ అవుతుంది. చుండ్రు వదిలిపోతుంది. తలలోని మృత కణాలు తొలగిపోతాయి. మీ జుట్టు మెరుస్తూ, స్మూత్‌గా మారిపోతుంది. జుట్టు రాలిపోయేవారు ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలుంటాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి

## ప్రెగ్నెన్సీ సమయంలో ప్రయాణిస్తున్నారా?
# ఈ విషయం తప్పక తెలుసుకోండి..



గర్భిణీలు ప్రయాణాల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో వారి ఆరోగ్యం చాలా సున్నితంగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సాధారణంగానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. గర్భిణీలు ఈ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం చాలా జాగ్రత్తగా ఉండాలని.. మనలో చాలా మందికి ట్రావెలింగ్ చాలా సరదా. అయితే అన్ని సమయాల్లో ఆ అలవాటు ఆనందాన్ని నింపదు. ముఖ్యంగా గర్భిణీలు ప్రయాణాల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో వారి ఆరోగ్యం చాలా సున్నితంగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సాధారణంగానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. గర్భిణీలు ఈ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం చాలా జాగ్రత్తగా ఉండాలని అందుకే వైద్యులు పదే పదే సూచిస్తుంటారు. అయితే ప్రెగ్నెన్సి సమయంలో ప్రయాణించాలంటే అమ్మాయిలు కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే చిన్న నిర్లక్ష్యం కొన్నిసార్లు తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అందువల్ల గర్భిణీ సుదీర్ఘ ప్రయాణానికి వెళ్లే ముందు ఈ కింది జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

### వైద్యుడిని సంప్రదించాలి

ప్రెగ్నెన్సి సమయంలో అమ్మాయిలు దూర ప్రయాణాలు చేసే ముందు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా వారికి ఏవైనా దీర్ఘకాలిక వ్యాధులు ఉంటే లేదా రోజూ మందులు వాడుతుంటే.. ఇలాంటి వారు తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. తనిఖీ తర్వాత డాక్టర్ మీకు సరైన సలహా ఇస్తారు.

### ఆహారంపై శ్రద్ధ

గర్భిణీలు ప్రయాణాలలో జంక్ ఫుడ్, వేయించిన, కారంగా ఉండే ఆహారాన్ని తినకూడదు. అలాంటి ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందువల్ల ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు శుభ్రమైన నీళ్లు తాగాలి. అలాగే వీలైనంత వరకు కారంగా ఉండే ఆహారాన్ని తినకుండా నిరోధించాలి. ప్రయాణ సమయంలో అలసట చాలా సాధారణం. ముఖ్యంగా గర్భిణీలు సులువుగా అలసి పోతారు. కాబట్టి ఈ సమయంలో విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం. అలాగే తగినంత నిద్ర కూడా అవసరం. అలసట, నిద్ర లేకపోవడం మీ రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. నిద్ర లేకపోవడం అలసట, ఒత్తిడికి దారితీస్తుంది. కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం.

### సౌకర్యవంతమైన సీట్లను ఎంచుకోవాలి

ప్రయాణ సమయంలో సౌకర్యవంతమైన సీటును ఎంచుకోవాలి. మీరు రైలులో ప్రయాణిస్తుంటే, వాష్‌రూమ్‌కు దగ్గరగా ఉన్న సీటును ఎంచుకోండి. ఎందుకంటే తరచుగా వాష్‌రూమ్‌కు వెళ్లాల్సి ఉంటుంది. వదులుగా, సౌకర్యవంతమైన దుస్తులు ధరించాలి. ముఖ్యంగా కారులో ప్రయాణిస్తుంటే మాత్రం సీటు బెల్ట్ ధరించడం గుర్తుంచుకోవాలి. అలాగే మీరు వెళ్లే ప్రదేశం వాతావరణం, ఆహారం, తాగునీటి గురించి ముందుగానే క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ఎక్కి దిగాల్సిన ప్రదేశాలకు వెళ్లకుండా ఉండటమే మంచిది. మీరు వెళ్లే ప్రదేశం చుట్టుపక్కల ఉన్న ఆసుపత్రులు, వైద్యుల గురించి కూడా సమాచారం ముందే సేకరించాలి. ఒకవేళ ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ఆ వైద్యుడిని సంప్రదించడంలో ఆలస్యం చేయకూడదు.

### ముఖ్యమైన మందులను వెంట తీసుకెళ్లాలి

గర్భధారణ సమయంలో ప్రయాణించేటప్పుడు మందులను ఎల్లప్పుడూ మీతో తీసుకెళ్లాలి. దీన్ని నిర్లక్ష్యం చేయవద్దు. ప్రయాణ తేదీకి కొన్ని రోజుల ముందే వైద్యుడిని సందర్శించి, మీకు ఏదైనా సమస్య ఉంటే అతనికి తెలియజేయాలి. తద్వారా వైద్యులు మీకు అవసరమైన మందులను అందిస్తారు. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం..
## షుగర్‌ను కూకటివేళ్ల నుండి నయం చేసే దివ్యాస్త్రం..!



మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటిపువ్వుతో ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అరటి పువ్వులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఫైబర్, ప్రోటీన్స్, విటమిన్ ఎ, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం ఉంటాయి. ఎముకలను బలంగా ఉంచడంలో ఇవి సహాయపడతాయి. అరటి పువ్వులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అరటి పువ్వులో విటమిన్లు ఏ సీ పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. సీజనల్ జబ్బులు రాకుండా వ్యాధులను నివారిస్తాయి. దీనిలో ఉండే మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ముఖ్యంగా దీనిలో ఉండే విటమిన్ బి6.. మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అరటి పువ్వును ఆహారంలో భాగంగా చేసుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలిక వ్యాధులు కూడా తగ్గుతాయి. అరటి పువ్వులో మెగ్నీషియం చాలా సమృద్ధిగా ఉంటుంది. మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటి పువ్వులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నొప్పి, వాపులు, ఆర్థరైటిస్ వంటి సమస్యల్ని ఇవి తొలగిస్తాయి. అరటి పువ్వును తీసుకుంటే ఒత్తిడి తగ్గుతుంది. ఆందోళన, డిప్రెషన్ వంటి బాధలు కూడా ఉండవు. అరటి పువ్వు తీసుకుంటే పాలిచ్చే తల్లుల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది. బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్

### ఈ ఒక్క ఏరియాలోనే ఇల్లు కావాలంటున్న కొనుగోలుదారులు



భాగ్యనగరంలో స్థిరాస్తి రంగం ఎప్పుడూ ఒక కొత్త మలుపు తీసుకుంటూనే ఉంటుంది. ఒకప్పుడు మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాలు ఐటీ కంపెనీల రాకతో ఎలాగైతే ఊహించని రీతిలో అభివృద్ధి చెందాయో.. ఇప్పుడు సరిగ్గా అదే తరహా వృద్ధి ఉత్తర హైదరాబాద్' వైపు కనిపిస్తోంది. రియల్టీ నిపుణుల విశ్లేషణ ప్రకారం.. రాబోయే కొద్ది ఏళ్లలోనే ఈ ప్రాంతం గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ స్థాయికి చేరుకోనుంది.గతంలో ఐటీ రంగం కేవలం పశ్చిమ హైదరాబాద్‌కే పరిమితమై ఉండేది. అయితే, నగరం నలువైపులా ఐటీని విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కండ్లకోయలో భారీ ఐటీ పార్క్‌ను ఏర్పాటు చేస్తోంది. సుమారు 6 లక్షల చదరపు అడుగుల బిల్టప్ ఏరియాతో నిర్మిస్తున్న ఈ పార్క్.. విస్తీర్ణంలో ప్రఖ్యాత సైబర్ టవర్స్ కంటే పెద్దదిగా ఉండబోతోంది. భవిష్యత్తులో ఇక్కడ దాదాపు 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ ప్రాజెక్టు ప్రకటనతోనే ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ఒక్కసారిగా పుంజుకుంది.ఉత్తర హైదరాబాద్ అభివృద్ధికి రవాణా సౌకర్యాలు వెన్నెముకగా నిలుస్తున్నాయి:రహదారులు: హైదరాబాద్-నాగ్‌పూర్ జాతీయ రహదారి ఈ ప్రాంతం గుండా వెళుతుంది. రద్దీని తగ్గించేందుకు సుచిత్ర నుండి కొంపల్లి వరకు సుమారు 10 కి.మీ మేర మూడు ఎలివేటెడ్ కారిడార్లను నిర్మించాలని అధికారులు ప్రతిపాదించారు.రైల్వే & ఎంఎంటీఎస్: ముంబై, షిర్డీ వెళ్లే ప్రధాన రైలు మార్గంతో పాటు బొల్లారం, మేడ్చల్ వరకు ఎంఎంటీఎస్ సదుపాయం ఉండటం ఉద్యోగులకు వరం.ప్రాముఖ్యత: ఇక్కడ జీనోమ్ వ్యాలీ, నల్సార్ వంటి అంతర్జాతీయ విద్యా, వైద్య సంస్థలు ఇప్పటికే కొలువుదీరాయి. ఇతర హైవేలతో పోలిస్తే ఇక్కడ ట్రాఫిక్ తక్కువగా ఉండటం వల్ల 30 నిమిషాల్లోనే నగరం నడిబొడ్డుకు చేరుకోవచ్చు.హైదరాబాద్‌లో గుడ్డిగా ఇల్లు కొని మోసపోవద్దు.. అనుమతులపై తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన హైడ్రా.. హైదరాబాద్‌లో గుడ్డిగా ఇల్లు కొని మోసపోవద్దు.. అనుమతులపై తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన హైడ్రా..అందుబాటులో ధరలు మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాలు ప్రస్తుతం ఖరీదైన పెట్టుబడి మార్కెట్లుగా మారాయి. సామాన్యులకు అక్కడ స్థలాలు కొనడం కష్టతరంగా మారింది. దీనికి భిన్నంగా ఉత్తర హైదరాబాద్‌లోని కొంపల్లి, మేడ్చల్ వైపు ధరలు అందుబాటులో ఉన్నాయి.అపార్ట్‌మెంట్లు: చదరపు అడుగుకు రూ.4,500 - రూ.5,000.గేటెడ్ కమ్యూనిటీ: చ.అ.కు రూ.5,500 - రూ.6,000.ఓపెన్ ప్లాట్లు: గజం ధర రూ.60,000 నుండి రూ.80,000 వరకు పలుకుతోంది.హాట్‌స్పాట్‌గా మారుతున్న ప్రాంతాలుప్రస్తుతం జీడిమెట్ల, దూలపల్లి, అల్వాల్, బొల్లారం, కొంపల్లి, కండ్లకోయ, శామీర్‌పేట మరియు మేడ్చల్ వంటి ప్రాంతాలు పెట్టుబడులకు కేంద్ర బిందువులుగా మారాయి. నిజామాబాద్, కామారెడ్డి వంటి ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన వారు కూడా ఇక్కడ భూములను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు ఇప్పటికే ఈ ప్రాంతంలో భారీ విల్లా ప్రాజెక్టులు, ఆకాశహర్మ్యాలను నిర్మించడానికి భూములను సేకరిస్తున్నాయి.ఏదేమైనా అభివృద్ధిని ముందుగానే ఊహించి పెట్టుబడి పెట్టే వారికి ఉత్తర హైదరాబాద్ ఒక బంగారు అవకాశంలా కనిపిస్తోంది. పశ్చిమ హైదరాబాద్‌తో పోలిస్తే ఇక్కడ తక్కువ ధరకే మెరుగైన జీవన ప్రమాణాలు కలిగిన ఇళ్లు లభించే అవకాశం ఉండటమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు.డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి.

# బెంగళూరు రియల్ ఎస్టేట్ దూకుడు!



### మెట్రో పుణ్యమా అని ఆ ఏరియాల్లో

### 40% పెరగనున్న ధరలు!

బెంగళూరు అంటే ముందుగా ట్రాఫిక్ గుర్తొస్తుంది. కానీ ఇప్పుడు సీన్ మారుతోంది! బెంగళూరు అంటే మెట్రో సర్వీస్ కు కేరాఫ్ అనేగా సిటీ డెవలప్ అవుతుంది. మన సిలికాన్ వ్యాలీలో మెట్రో నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తుండటంతో, రియల్ ఎస్టేట్ మార్కెట్ ఒక్కసారిగా హీటెక్కింది. ముఖ్యంగా కొత్తగా వస్తున్న యెల్లో లైన్, పింక్ లైన్ మెట్రోల వల్ల కొన్ని ఏరియాల్లో ఇళ్ల ధరలు ఆకాశాన్ని తాకబోతున్నాయని ప్రముఖ సంస్థ 'కొలియర్స్ ఇండియా' తాజా నివేదిక వెల్లడించింది. వచ్చే రెండేళ్లలో ప్రాపర్టీ రేట్లు ఏకంగా 20% నుండి 40% వరకు పెరిగే అవకాశం ఉందట! ఏ ఏరియాల్లో డిమాండ్ పెరుగుతోంది? ముఖ్యంగా సౌత్ బెంగళూరులో మెట్రో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. 2025లో అందుబాటులోకి వచ్చిన యెల్లో లైన్ (ఆర్వీ రోడ్ - బొమ్మసంద్ర) ఎలక్ట్రానిక్ సిటీ వంటి ఐటీ హబ్‌లకు కనెక్టివిటీని పెంచింది. దీనివల్ల ఆ ప్రాంతాల్లో రేట్లు ఇప్పటికే భారీగా పెరిగాయి. ఇక ఇప్పుడు అందరి కళ్లు పింక్ లైన్ (కాలేన అగ్రహార - నాగవార) మీద ఉన్నాయి. ధరల పెరుగుదల అంచనాలు ఇలా ఉన్నాయి.. బన్నెరఘట్ట రోడ్డు: ఇక్కడ పింక్ లైన్ ప్రభావం వల్ల వచ్చే రెండేళ్లలో ధరలు 30% నుండి 40% వరకు పెరగొచ్చని అంచనా. జేపీ నగర్: ఇక్కడ కూడా మెట్రో రాకతో 20% నుండి 30% వరకు ప్రాపర్టీ విలువ పెరగనుంది. ఎలక్ట్రానిక్ సిటీ: ఇప్పటికే 45% పెరుగుదల చూసిన ఈ ఏరియాలో, మరో 20-30 % పెరిగే ఛాన్స్ ఉంది. బీటీఎమ్ లేఅవుట్ & జయనగర్: ఈ ప్రాంతాల్లో కూడా 10% నుండి 20% వరకు పెరుగుదల కనిపి స్తుంది. ఎందుకు ఈ పెరుగుదల? సాధారణంగా ఎక్కడైనా రవాణా సౌకర్యం పెరిగితే అక్కడ డిమాండ్ పెరుగుతుంది. పింక్ లైన్ అందు బాటులోకి వస్తే బన్నెరఘట్ట రోడ్డు, జేపీ నగర్, శివాజీ నగర్ వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రయాణం చాలా ఈజీ అయిపోతుంది. ప్రయాణ సమయం తగ్గడం వల్ల ఐటీ ఉద్యోగులు, మిడిల్ క్లాస్ ఫ్యామిలీలు ఈ ఏరియాల్లో ఇళ్లు కొనడానికి లేదా అద్దెకు ఉండటానికి ఆసక్తి చూపిస్తున్నారు. దీనివల్ల లగ్జరీ అపార్ట్‌మెంట్లతో పాటు మిడి ల్-ఇన్కమ్ ఇళ్లకు కూడా విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. డెవలపర్ల ప్లాన్ ఏంటి ఈ డిమాండ్‌ను గమనించిన పెద్ద పెద్ద బిల్డర్లు పింక్ లైన్ పరిసర ప్రాంతాల్లో కొత్త ప్రాజెక్టులను వేగంగా లాంచ్ చేస్తున్నారు. ఆఫీస్ స్పేస్‌లు, రిటైల్ షాపులు, హోటళ్లు కూడా ఇక్కడ భారీగా రాబోతున్నాయి. మొత్తానికి, బెంగళూరు లో ఇల్లు కొనాలనే ఆలోచన ఉంటే మాత్రం ఆలస్యం చేయకపోవడమే మంచిదని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. ఎందుకంటే మెట్రో రైలు పట్టాలెక్కే కొద్దీ, ఇళ్ల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు వెళ్లేలా ఉన్నాయి!

# ఆఫీస్‌కు వెళ్లక్కర్లేదు బాస్ టెన్షన్ లేదు!

### జీతం మాత్రం 9 కోట్లు! ఇదెలా సాధ్యం



సోషల్ మీడియాలో ప్రస్తుతం ఒక వార్త ట్రెండింగ్ ) లో ఉంది. సాధారణంగా సాఫ్ట్‌వేర్ రంగంలో లేదా పెద్ద కంపెనీల్లో 15-20 ఏళ్ల అనుభవం ఉన్నవారికి కోట్లలో జీతం ఉండటం చూస్తుంటాం. కానీ, కేవలం 3 ఏళ్ల ఎక్స్‌పీరియన్స్‌తో ఏకంగా రూ. 9 కోట్ల వార్షిక ప్యాకేజీని అందుకుంటున్నానని ఒక యువతి చేసిన పోస్ట్ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. సతాక్షి అనే యువతి తన రిమోట్ వర్క్ శాలరీ వివరాలను వెల్లడించడంతో నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. గూగుల్ మేనేజర్‌తో సమానంగా.. సతాక్షి తన పోస్ట్‌లో పేర్కొన్న దాని ప్రకారం.. ఆమె అందుకుంటున్న ప్యాకేజీ గూగుల్ ఇండియాలోని ఒక సీనియర్ మేనేజర్ శాలరీతో సమానం. "ఇదే రిమోట్ ఎంప్లాయ్‌మెంట్ అందం" అంటూ ఆమె చెప్పుకొచ్చింది. మొదట్లో చాలా మంది ఇది నిజం కాదని కొట్టిపారేసినప్పటికీ, ఆమె తన ఆఫర్ లెటర్ స్క్రీన్ షాట్‌లను షేర్ చేయడంతో అందరి నోళ్లు మూతపడ్డాయి. తన విజన్, ఆలోచనా విధానం కంపెనీ లక్ష్యాలకు అనుగుణంగా ఉండటం వల్లే ఈ భారీ ప్యాకేజీ లభించిందని ఆమె తెలిపింది. కేవలం కంపెనీలే లక్ష్యం వద్దు! చాలా మంది యువత మెటా, అమెజాన్, ఆపిల్, నెట్‌ఫ్లిక్స్, గూగుల్ వంటి దిగ్గజ కంపెనీల వెంటే పడుతుంటారు. కానీ సతాక్షి మరోలా ఆలోచించమని చెబుతోంది. అక్కడ పోటీ విపరీతంగా ఉంటుందని, కేవలం ఆ రొటీన్ పద్ధతిలో వెళ్లకుండా గ్లోబల్ రిమోట్ మార్కెట్‌ను ఎక్స్ ప్లోర్ చేయాలని సూచిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా టాలెంట్ ఉన్నవారి కోసం భారీగా చెల్లించే కంపెనీలు చాలా ఉన్నాయని ఆమె అభిప్రాయపడింది. కోట్లలో జీతం రావాలంటే ఏం చేయాలి డాలర్లు లేదా యూరోలలో జీతం ఇచ్చే రిమోట్ జాబ్స్ సాధించడం అంత సులభం కాదని ఆమె హెచ్చరించింది. నైపుణ్యం ఏదైనా ఒక రంగంలో పూర్తి పట్టు సాధించాలి. నెట్‌వర్కింగ్: గ్లోబల్ కంపెనీలతో నిరంతరం టచ్‌లో ఉండాలి. నిలకడ: ఫుల్ టైమ్ జాబ్ చేస్తూనే గ్లోబల్ అవకాశాల కోసం వెతకడం మానేయకూడదు. అందరూ చేసే పని చేస్తే అందరికీ వచ్చే జీతమే వస్తుందని, ప్రత్యేకంగా ఎదగాలంటే గ్లోబల్ మార్కెట్ డిమాండ్‌కు తగ్గట్టుగా స్కిల్స్ పెంచుకోవాలని ఆమె స్పష్టం చేసింది. రిమోట్ వర్క్ ఎందుకు బెస్ట్? ప్రస్తుతం సాఫ్ట్‌వేర్, ఏఐ , డిజైనింగ్, మార్కెటింగ్ వంటి రంగాల్లో ఉన్నవారికి దేశ సరిహద్దులతో సంబంధం లేకుండా అవకాశాలు వస్తున్నాయి. ఇండియాలో ఉంటూనే అమెరికా లేదా యూరప్ కంపెనీలకు పని చేయడం వల్ల తక్కువ ఖర్చుతో కూడిన జీవనం సాగిస్తూనే, విదేశీ కరెన్సీలో భారీగా సంపాదించే వీలుంటుంది. ఈ ట్రెండింగ్ పోస్ట్ ద్వారా మనకు అర్థమయ్యే విషయం ఒక్కటే.. సక్సెస్‌కు ఇప్పుడు పాత పద్ధతులే కాదు, కొత్త మార్గాలు కూడా చాలా ఉన్నాయి! మరో ముఖ్యమైన విషయం ఏంటంటే, ఇలాంటి భారీ ప్యాకేజీలు అందరికీ ఒకేసారి రాకపోవచ్చు, కానీ ప్రయత్నం మాత్రం ఆపకూడదు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కంపెనీలు డిగ్రీల కంటే కేవలం ప్రతిభకే పట్టం కడుతున్నాయి. మీరు ఏ ఊరిలో ఉన్నా, మీ దగ్గర గ్లోబల్ మార్కెట్‌కు కావాల్సిన నైపుణ్యం ఉంటే ఆకాశమే హద్దుగా సంపాదించవచ్చు. అందుకే రొటీన్ బాటలో కాకుండా, కొత్త టెక్నాలజీలను నేర్చుకుంటూ అంతర్జాతీయ వేదికలపై మీకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోండి. అప్పుడు విజయం మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తుంది!

# ఉద్యోగం వదిలేసి స్టార్టప్ మొదలుపెట్టాడు




4 నెలల్లోనే రూ. 1 కోటి కొల్లగొట్టాడు! కేవలం 24 ఏళ్ల వయసులోనే ఓ భారతీయ యువ స్టార్టప్ ఫౌండర్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. తన స్టార్టప్ కేవలం నాలుగు నెలల్లోనే రూ. 1 కోటి ఆదాయాన్ని ఆర్జించిందని ఆయన చేసిన ప్రకటన నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వార్త ఇప్పుడు ఉద్యోగుల మధ్య పెద్ద చర్చకు దారితీసింది. చాలామంది యువ ప్రొఫెషనల్స్ తమ రెగ్యులర్ ఉద్యోగాలను వదిలేసి, స్టార్టప్ రంగంలో అదృష్టాన్ని పరీక్షించుకోవాలని కలలు కంటున్నారు. అన్ష్ చౌదరి తన కార్పొరేట్ ఉద్యోగానికి రాజీనామా చేసి, ఆన్‌లైన్ క్రియేటర్ల కోసం 'ాఱఅప్రొశ్రీఖంవ' అనే స్టార్టప్‌ను ప్రారంభించారు. భారతదేశంలో ప్రస్తుతం పెరుగుతున్న 'సైడ్ హజిల్' సంస్కృతికి ఇదొక నిదర్శనం. ఇన్‌ఫ్లుయెన్సర్లు తమ లింక్స్‌ను సులభంగా మేనేజ్ చేసుకోవడానికి, తద్వారా ఆదాయాన్ని పెంచుకోవడానికి ఈ ప్లాట్‌ఫామ్ ఉపయోగపడుతుంది. డిజిటల్ టూల్స్ స్థానిక ఆర్థిక వ్యవస్థను ఏ స్థాయిలో మారుస్తున్నాయో ఈ స్టార్టప్ వృద్ధిని చూస్తే అర్థమవుతుంది. రూ. 1 కోటి క్లెయిమ్ - ఇండియాలో క్రియేటర్ టూల్స్ ట్రెండ్ రూ. 1 కోటి అనగానే అది మొత్తం లాభం అని అనుకుంటే పొరపాటే. ఇది ప్లాట్‌ఫామ్ ద్వారా జరిగిన మొత్తం సేల్స్ ను సూచిస్తుంది. అంటే, వివిధ క్రియేటర్లు ఈ ప్లాట్‌ఫామ్ ఉపయోగించి జరిపిన లావాదేవీల మొత్తం ఇది. స్టార్టప్‌కు వచ్చే అసలు ఆదాయం కేవలం ట్రాన్సాక్షన్ ఫీజులు, మంత్లీ సబ్‌స్క్రిప్షన్ల ద్వారా మాత్రమే వస్తుంది. కొత్తగా బిజినెస్ మొదలుపెట్టే ప్రతి భారతీయ యువ పారిశ్రామికవేత్త ఈ లెక్కలను స్పష్టంగా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్ రంగంలో భారత్ గ్లోబల్ హబ్‌గా మారుతోంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లలో క్రియేటర్ టూల్స్‌కు ఇప్పుడు విపరీతమైన డిమాండ్ ఉంది. డిజిటల్ ప్రొడక్ట్స్ అమ్మడానికి లేదా పెయిడ్ కన్సల్టేషన్ల కోసం వారు ఈ యాప్స్‌ను వాడుతున్నారు. సాధారణంగా ఇలాంటి ప్లాట్‌ఫామ్‌లు ప్రతి సేల్‌పై 5 నుంచి 10 శాతం వరకు ఫీజును వసూలు చేస్తాయి. వివరాలు వివరణ స్టార్టప్ పేరు రిపోర్ట్ చేసిన సేల్స్ 1 కోటి ఆదాయ రకం ప్లాట్‌ఫామ్ ఇలాంటి బిజినెస్ ప్రారంభించాలంటే పక్కా ప్లానింగ్, చట్టపరమైన ట్యాక్స్ నిబంధనల అవగాహన ఉండాలి. టర్నోవర్ నిర్దేశిత పరిమితి దాటినప్పుడు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అలాగే, ఫుల్ టైమ్ ఉద్యోగానికి రాజీనామా చేసే ముందే, మీ ఐడియాలను సైడ్ ప్రాజెక్ట్‌లుగా టెస్ట్ చేయడం ఉత్తమం. దీనివల్ల రిస్క్ తగ్గుతుంది. ఫౌండర్ సక్సెస్ స్టోరీ ఇంటర్నెట్ పవర్‌ను మరోసారి నిరూపించింది. ఇది ఎంతోమందికి సొంతంగా బిజినెస్ ప్రారంభించాలనే స్ఫూర్తినిస్తోంది. అయితే, కేవలం ఒక్క వైరల్ మూమెంట్‌తోనే విజయం రాదు, దీర్ఘకాలం రాణించాలంటే నిరంతర కష్టపడే తత్వం చాలా అవసరం.

# ముందు ఆ నిషేధం ఎత్తివేయండి తర్వాత చర్చలు గురించి మాట్లాడదాం



ట్రంప్‌కు ఇరాన్ దిమ్మతిరిగే షరతు అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు మరో కీలక మలుపు తిరిగాయి. ఇరాన్‌తో యుద్ధాన్ని నివారించేందుకు పాకిస్థాన్ వేదికగా జరుగుతున్న శాంతి చర్చలకు హాజరయ్యే విషయంలో టెహ్రాన్ అత్యంత కఠినమైన షరతును విధించింది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా సైన్యం విధిస్తున్న నావికా దళ దిగ్బంధనాన్ని తక్షణమే ఎత్తివేస్తేనే తాము చర్చల బల్ల ముందుకు వస్తామని ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావానీ స్పష్టం చేశారు. అమెరికా ఒకవైపు కాల్పుల విరమణను పొడిగిస్తూనే.. మరోవైపు ఓడరేవులను దిగ్బంధించడం 'యుద్ధ విరమణ నిబంధనలను ఉల్లంఘించడమే'నని ఆయన అభివర్ణించారు. శాంతిని కోరితే తాము సిద్ధమని, ఒకవేళ యుద్ధమే కావాలనుకుంటే దానికి కూడా ఇరాన్ వెనకాడదని ఆయన హెచ్చరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పాకిస్థాన్ నాయకత్వం చేసిన విజ్ఞప్తి మేరకు కాల్పుల విరమణను నిరవధికంగా పొడిగిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, ఇరాన్ ఉన్నతాధికారుల నుండి మాత్రం వ్యతిరేక సంకేతాలే అందుతున్నాయి. ముఖ్యంగా ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ సలహాదారు మహ్దీ మొహమ్మదీ అమెరికా వైఖరిని ఎద్దేవా చేస్తూ, "ఓడిపోతున్న పక్షం షరతులు విధించదు" అని వ్యాఖ్యానించారు.కాల్పుల విరమణ ఒప్పందంపై ట్రంప్ కీలక ప్రకటన..హోర్ముజ్ జలసంధిని వదిలేది లేదంటూ ఇరాన్‌కు మరో వార్నింగ్.. మరోవైపు ఇస్లామాబాద్‌లో జరగాల్సిన ఈ చర్చలపై అనిశ్చితి నీడలు కమ్ముకున్నాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, వారి ప్రతినిధి బృందం పాకిస్థాన్ పర్యటనను వైట్ హౌస్ ప్రస్తుతానికి నిలిపివేసింది. అయినప్పటికీ, పాకిస్థాన్ ప్రభుత్వం మాత్రం శాంతి చర్చల కోసం అత్యున్నత స్థాయి భద్రతా ఏర్పాట్లు చేసింది. ఇస్లామాబాద్ మరియు రావల్పిండి పరిసర ప్రాంతాల్లో దాదాపు 20,000 మందికి పైగా భద్రతా సిబ్బందిని మోహరించింది. పాకిస్థాన్ ప్రధాని షాబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ చేస్తున్న రాయబార ప్రయత్నాలు ఫలించాలంటే, అమెరికా దిగ్బంధనాన్ని సడలించాలని పట్టుబడుతోంది. ఈ పరిణామాలు గమనిస్తే, కాల్పుల విరమణ పొడిగించబడినప్పటికీ, దిగ్బంధనం కొనసాగినంత కాలం చర్చలు పట్టాలెక్కడం కష్టమనిపిస్తోంది. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఈ 'మైండ్ గేమ్' అంతర్జాతీయ సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# కుప్పకూలిన సూచీలు

# అమ్మకాల ఒత్తిడితో బేర్‌మన్న మార్కెట్

### బలహీన అంతర్జాతీయ సంకేతాలతో మార్కెట్లకు భారీ నష్టం

### 670 పాయింట్లకు పైగా పతనమై 77,845 వద్దకు సెన్సెక్స్

### ఫార్మా, ఆయిల్, గ్యాస్ మినహా అన్ని రంగాల షేర్లు డల్



బలహీనమైన అంతర్జాతీయ సంకేతాలు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాల ఒత్తిడితో గురువారం ఉదయం భారత స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. గత కొన్ని రోజుల ర్యాలీ తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు కుప్పకూలాయి.ఉదయం 9:25 గంటల సమయానికి సెన్సెక్స్ 671 పాయింట్లు (0.85%) నష్టపోయి 77,845 వద్ద ట్రేడ్ అవుతుండగా, నిఫ్టీ 179 పాయింట్లు (0.74%) క్షీణించి 24,198 వద్ద కొనసాగుతోంది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా స్వల్ప నష్టాల్లోనే ఉన్నాయి. ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాలు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ముఖ్యంగా ఆటో, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ రంగాల షేర్లు ఒక శాతానికి పైగా నష్టపోయాయి.ఏప్రిల్ 22న విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ. 2,078 కోట్ల విలువైన షేర్లను నికరంగా అమ్మగా, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు సైతం రూ. 1,078 కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించారు. ఈ అమ్మకాల ఒత్తిడి మార్కెట్ల పతనానికి ప్రధాన కారణంగా నిలుస్తోంది.ఆసియా మార్కెట్లలో చైనా, జపాన్, హాంగ్‌కాంగ్, దక్షిణ కొరియా సూచీలు నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. అయితే, అమెరికా మార్కెట్లు బుధవారం రాత్రి లాభాలతో ముగిశాయి. ఇరాన్‌తో కాల్పుల విరమణను పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో అక్కడ మార్కెట్లు సానుకూలంగా స్పందించాయి. సాంకేతికంగా, నిఫ్టీకి 24,10024,000 పాయింట్ల వద్ద మద్దతు లభించవచ్చని, 24,40024,500 శ్రేణిలో నిరోధం ఎదురుకావచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# ఆటో డెబిట్ చెల్లింపులపై ఆర్‌బీఐ గుడ్‌న్యూస్

### ఇక ఓటీపీ అవసరం లేదు!

### ఆటో డెబిట్ చెల్లింపులకు ఓటీపీ నిబంధనల సడలింపు

### రూ.15,000 వరకు చెల్లింపులకు ఓటీపీ నుంచి మినహాయింపు

### బీమా, సిప్, క్రెడిట్ కార్డులకు లక్ష రూపాయల వరకు వెసులుబాటు

### చెల్లింపులకు ముందు, తర్వాత కొనసాగనున్న ఎస్సెమ్మెస్ అలర్ట్‌లు

కరెంట్ బిల్లు, గ్యాస్, ఓటీటీ సబ్‌స్క్రిప్షన్‌ల వంటి రికరింగ్ చెల్లింపులు చేసేవారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) శుభవార్త చెప్పింది. ప్రతిసారీ ఓటీపీ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండా, రూ.15,000 వరకు ఆటోమేటిక్ చెల్లింపులకు అనుమతిస్తూ నిబంధనలను సడలించింది. దీంతో తరచూ చేసే పేమెంట్లు మరింత సులభతరం కానున్నాయి.వినియోగదారుల సౌలభ్యం కోసం ఆర్‌బీఐ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ బిల్లులకు రూ.15,000 పరిమితి వర్తించనుండగా, బీమా ప్రీమియం, మ్యూచువల్ ఫండ్ సిప్, క్రెడిట్ కార్డు చెల్లింపుల వంటి వాటికి ఈ పరిమితిని రూ.లక్ష వరకు పెంచారు. ఈ మొత్తానికి మించి లావాదేవీ జరిపితే మాత్రం ఓటీపీ తప్పనిసరిగా ఎంటర్ చేయాల్సి ఉంటుంది. అయితే, ఏదేని సేవ కోసం తొలిసారి ఆటో డెబిట్ ఏర్పాటు చేసుకునేటప్పుడు, మొత్తం ఎంతైనా సరే ఓటీపీని నమోదు చేయడం తప్పనిసరి.ఓటీపీ అవసరం లేకుండా డబ్బులు డెబిట్ అయినప్పటికీ, భద్రత విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. చెల్లింపు జరగడానికి కనీసం 24 గంటల ముందు, ఆ తర్వాత కూడా సంబంధిత బ్యాంకులు వినియోగదారులకు ఎస్సెమ్మెస్ ద్వారా అలర్ట్ సందేశాలు పంపిస్తాయి. ఈ ప్రక్రియ యథాతథంగా కొనసాగుతుంది.ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో వినియోగదారులకు సౌలభ్యం పెరగనుంది. ఫోన్‌కు సిగ్నల్ లేకపోవడం, ఓటీపీ ఆలస్యంగా రావడం వంటి కారణాలతో చెల్లింపులు విఫలమయ్యే సమస్యలు ఇక ఉండవు. తద్వారా సేవల అంతరాయంతో పాటు క్రెడిట్ కార్డు, విద్యుత్ బిల్లుల ఆలస్యానికి విధించే జరిమానాల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.




## నీకెంత.. నాకెంత?.. ఆకట్టుకుంటున్న 'ఎంఆర్‌పీ' టీజర్!

టాలీవుడ్ నటులు నరేశ్ అగస్త్య, వెన్నెల కిశోర్ ప్రధాన పాత్రల్లో శ్రవణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఎంఆర్‌పీ' 'నీకెంత, నాకెంత' అనే ఆసక్తికరమైన ఉపశీర్షికతో ఈ సినిమా రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 'మన కల కోసం మనం పనిచేయకపోతే.. వేరే వాళ్ల కలల కోసం మనం పనిచేయాల్సి ఉంటుంది' అనే డైలాగుతో ప్రారంభమైన ఈ టీజర్ సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ నటి, బిగ్ బాస్ ఫేమ్ డోనాల్ బిష్ట్ టాలీవుడ్‌లోకి కథానాయికగా అడుగుపెడుతున్నారు. ఈ టీజర్‌ను గమనిస్తే, మధ్యతరగతి యువత కలలు, నేటి సమాజంలో ఆర్థిక సంబంధాల చుట్టూ సాగే ఒక విభిన్నమైన కాన్సెప్ట్ ఓరియెంటెడ్ కథాంశంతో ఈ సినిమా రూపుదిద్దుకున్నట్లు తెలుస్తుంది. గతంలో 'మత్తు వదలరాస గుర్రం పాపి రెడ్డి వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నరేశ్ అగస్త్య మరో ఆసక్తికర పాత్రలో కనిపిస్తుండగా, వెన్నెల కిశోర్ తనదైన శైలిలో వినోదాన్ని పంచేందుకు సిద్ధమయ్యారు. ఎం.ఎస్.ఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతున్న ఈ చిత్రం కామెడీ మరియు యాక్షన్ ఎలిమెంట్స్‌తో కూడిన పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

## అగధ'లో మహాదేవి

'దేవి', 'శత్రువు', 'ఒక్కడు', 'వర్షం', 'మనసంతా నువ్వే', 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' వంటి కల్ట్ చిత్రాల నిర్మాత, 'డర్టీ హరి', 'మళ్ళీ పెళ్లి' చిత్రాల దర్శకుడు ఎం.ఎస్.రాజు మరో సూపర్ ఇంట్రెస్టింగ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఆయన తాజా చిత్రం 'అగధ'. ఇందులో మహాదేవి పాత్ర పరిచయం ఈ మర్మమైన, దైవిక థ్రిల్లర్‌కు కొత్త ఉత్కంఠను జోడించింది. 'అగధ' ఫస్ట్ లుక్‌తో రేగిన ఉత్సుకత ఇప్పుడు తదుపరి వెల్లడికి దారి తీసింది. మునుపటి పోస్టర్‌లో దైవ విగ్రహం ముందు నిలబడి కనిపిం చిన ఆ రహస్య యువతి మరెవరో కాదు, కామాక్షి భాస్కర్ల అని చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఆమె ఈ చిత్రంలో కీలక కథా నాయిక మహాదేవి పాత్రను పోషిస్తున్నారు. ఫస్ట్ లుక్‌కు వస్తున్న స్పందన తో ఉప్పొంగిపోయిన ఎంఎస్ రాజు, ప్రేక్షకులు, శ్రేయోభి లాషులు, దర్శకులు, నటీనటులు అందించిన ప్రోత్సాహకరమైన మాటలకు, ప్రశంసలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక హృదయ పూర్వక లేఖను విడుదల చేశారు. ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా ద్వారా వెల్లువెత్తుతున్న ప్రేమ, తాను చెబు తున్న కథపై తన నమ్మకాన్ని మరింత బలపరిచిందని ఆయన పంచుకున్నారు. ఒక రచయితగా, దర్శకుడిగా ఈ ప్రోత్సాహం తన అత్యుత్తమ ప్రతిభను కనబరచడానికి, 'అగధ'లోని ప్రతి అంశం అంచనాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవడానికి తనను ప్రేరేపిస్తుందని ఆయన అన్నారు.





## థాయ్‌లాండ్‌లో నెల రోజుల పాటు సాగనున్న సుదీర్ఘ షెడ్యూల్

'ఈ నగరానికి ఏమైంది' భారీ విజయం సాధించింది, ముఖ్యంగా యువతలో ప్రత్యేకమైన స్థానం సంపాదించింది. స్నేహం, సరదా కథనంతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. కల్ట్ స్టేటస్ పొందిన ఈ సినిమా రీ-రిలీజ్ సమయంలో కూడా అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన అందుకుంది. ఈ సక్సెస్ ని కొనసాగిస్తూ మోస్ట్ ఎవైటెడ్ సీక్వెల్ 'ఈఎన్ఈ రిపీట్' ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటోంది. విశ్వక్ సేన్, అభినవ్ గోమఠం, వెంకటేష్ కాకుమాను మళ్లీ కలిసి నటిస్తూ, మొదటి భాగంలో కనిపించిన కెమిస్ట్రీని తిరిగి తెరపైకి తీసుకురానున్నారు. శ్రీనాథ్ మాగంటి కొత్తగా జాయిన్ అవుతున్నారు. తరుణ్ భాస్కర్ దర్శకత్వం వహిస్తూ తన యూనిక్ క్విర్కీ స్టైల్‌ను కొనసాగిస్తున్నారు. ఎస్ ఒరిజినల్స్, రూట్‌నోడ్ సినిమా బ్యానర్‌పై సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం థాయిలాండ్‌లో జరుగుతోంది, ఈ షెడ్యూల్ నెల పాటు కొనసాగుతుంది. సెట్ నుంచి వచ్చిన ఫోటో అందరినీ ఆకట్టుకుంది. "టీమ్ కన్యారాసి" గ్యాంగ్‌కు చెందిన ఆ నలుగురు అబ్బాయిలు, వింటేజ్ కన్వర్టిబుల్ కారులో హాయిగా కూర్చుని, ఎంతో ఉత్సాహంతో కనిపిస్తున్నారు. ఈ ఫ్రేమ్ రెట్రో వైబ్, మోడరన్ బ్రో ట్రిప్ స్ఫూర్తితో అందంగా కనిపిస్తోంది. మొదటి భాగంలో ఉన్న కేర్‌ఫ్రీ స్పిరిట్, ఫన్‌ను మళ్లీ తెరపైకి తీసుకురానున్నారు. ఒరిజినల్ టీమ్ తిరిగి కలవడంతో నాస్టాల్జియా కూడా యాడ్ అవుతోంది. ఈ సీక్వెల్‌కు స్ట్రాంగ్ టెక్నికల్ టీమ్ కూడా తోడైంది. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా, ఏజే ఆరోన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. రవితేజ గిరిజాల ఎడిటింగ్, సౌమిత్రి ఎన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

## 'పెద్ది'లో శ్రుతి హాసన్ స్పెషల్ సాంగ్ గ్లామర్‌తో పాటు డ్యాన్స్‌తోను ఇక విధ్వంసమే..!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది'కి సంబంధించిన తాజా అప్‌డేట్ టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్ కోసం ప్రముఖ హీరోయిన్ శృతి హాసన్‌ని ఎంపిక చేసినట్లు సమాచారం. ఇప్పటికే పలువురు హీరోయిన్ల పేర్లు వినిపించినా... చివరకు ఈ అవకాశాన్ని శృతి హాసన్ దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ స్పెషల్ సాంగ్ షూటింగ్ త్వరలోనే ప్రారంభమై, తక్కువ సమయంలో పూర్తయ్యేలా చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సినిమాకు హైలైట్‌గా నిలిచే ఈ పాటలో శృతి హాసన్ గ్లామర్, స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక శృతి హాసన్కు స్పెషల్ సాంగ్స్ కొత్తేమీ కాదు. గతంలోనే రామ్ చరణ్‌తో కలిసి 'ఎవడు' సినిమాలో 'పింపుల్ డింపుల్' పాటలో సందడి చేసిన విషయం తెలిసిందే. అలాగే మహేశ్ బాబు నటించిన 'ఆగడు' సినిమాలో కూడా ఆమె ప్రత్యేక గీతంలో మెరిసి ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు 'పెద్ది'లో మరోసారి స్పెషల్ సాంగ్‌తో రాబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పటికే ఈ సినిమా పై భారీ అంచనాలు ఉండగా... శృతి హాసన్ ఎంట్రీతో మరింత హైప్ పెరిగే అవకాశముంది.ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న 'పెద్ది' సినిమా నుంచి త్వరలోనే ఈ స్పెషల్ సాంగ్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఈ పాట ఎలా ఉండబోతుందో... శృతి హాసన్ ఏ రేంజ్‌లో ఆకట్టుకుంటుందో చూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'ఉప్పెన' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం పెద్ది కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె తెలుగులో చేస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఇది ఒకటిగా నిలుస్తోంది. మరో ప్రత్యేకత ఏమిటంటే... ఈ చిత్రానికి సంగీతం ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు. ఆయన స్వరపరిచే పాటలు, ముఖ్యంగా ఈ స్పెషల్ సాంగ్ సినిమాకు హైలైట్‌గా నిలుస్తాయని అభిమానులు ఆశిస్తున్నారు. మొత్తానికి 'పెద్ది'లో శృతి హాసన్ ఎంట్రీతో సినిమాపై హైప్ మరింత పెరిగింది.

## ఆ విషయంలో చాలా బాధపడ్డా



'ప్రేమలు' సినిమాతో యువతను అమితంగా ఆకట్టుకున్న మలయాళ నటి మమితా బైజు ప్రస్తుతం తమిళంలో వరుస సినిమాలు చేస్తున్నారు. విజయ్ హీరోగా తెరకెక్కిన 'జన నాయగన్'లో కీలక పాత్ర పోషించారు. విడుదల వాయిదా పడుతూ వస్తున్న ఈ చిత్రం ఇటీవల ఆన్‌లైన్‌లో లీక్ అయిన సంగతి తెలిసిందే. ఈ విషయం తెలిసి చాలా బాధపడ్డానని మమిత తెలిపారు. ఒక్క సినిమా వెనుక ఎంతోమంది కష్టం దాగుంటుందని, అది ఎప్పుడూ వృథా కాకూడదన్నారు. "జన నాయగన్ లీక్ గురించి నా సోదరుడి ద్వారా తెలిసింది. తొలుత నమ్మలేదు. ఎందుకంటే సోషల్ మీడియాలో వినిపించేవన్నీ వాస్తవాలు కాదు కదా. ఉద్దేశపూర్వకంగా కొందరు ప్రచారం చేస్తున్నారనుకున్నా. కానీ, అది నిజం కావడం దురదృష్టకరం" అని పేర్కొన్నారు. తాను హీరోయిన్‌గా నటించిన 'కర' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'కర' గురించి చెబుతూ.. "ధనుష్ సినిమా కోసం చాలా కష్టపడుతుంటారు. రోజంతా పని చేసినా ఆయన అలసిపోవడం చూడలేదు. పని పట్ల ఎంత నిబద్ధతగా ఉండాలన్నది ఆయన్ను చూసి నేర్చుకున్నా. రొటీన్ పాత్రలకు ఆయనెప్పుడూ దూరంగానే ఉంటారు. ప్రేక్షకులకు కొత్త కథలు, పాత్రలు పరిచయం చేస్తుంటారు. ఆయన సినిమాల్లో 'వీఐపీ' (తెలుగులో రఘువరన్ బీటెక్) బాగా ఇష్టం" అని తెలిపారు. ధనుష్ హీరోగా విఘ్నేశ్ రాజా తెరకెక్కించిన పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్ 'కర' ఈనెల 30న విడుదల కానుంది. తెలుగులోనూ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సూర్య కథానాయకుడిగా వెంకీ అట్లూరి తెరకెక్కిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్'లోనూ మమితే హీరోయిన్. ఈ మూవీ స్టోరీ వినగానే ఎంతగానో నచ్చిందని, ఈ ఛాన్స్ మిస్ చేసుకోకూడదనుకుని వెంటనే నటించేందుకు అంగీకరించానని తెలిపారు. మరో తమిళ్ మూవీ, ఓ మలయాళ సినిమాలో ఆమె నటిస్తున్నారు.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.